Regd. No.
H. ND. 88
సంపుటి: 56
సంచిక: 18


జిల్లాదర్పణం

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి

8-8-88
శుక్రవారం
12 పేజీలు
75 పైసలు.

వెంగళరావు రాష్ట్రంలో కాంగ్రెస్‌కు జవసత్వాలు కల్గించగలడా?



పూలపాన్పు కాదు!

ఆంధ్యంగానైనాసే ఏసిసి అధ్యక్షుడుగా శ్రీ జలగం వెంగళరావును ఏకగ్రీవంగా ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ తీసుకున్న చర్యవల్ల కాంగ్రెస్ (ఐ) లోని వివిధవర్గాలవారు హర్షం ప్రకటిస్తూ తర్వాతనుంచి వలగుతూనేవుండి. అయితే 1977 లో వెంగళరావు శ్రీమతి ఇందిరాగాంధీతో విభేదించి దూరమైనతర్వాత ఆమె వ్యతిరేకులుగా మారిన వారుకూడా రాష్ట్రనాయకులు ఎవ్వరికివ్వరు శ్రీ వెంగళరావుకు ఏసిసి అధ్యక్షుడుగా కాకుండా అడ్డువడ్డారు. వెంకటస్వామిని ఏసిసి అధ్యక్షుడుగా తొలగించి శ్రీ వెంగళరావును ఏసిసికి నియమించాలని శ్రీమతిగాంధీ భావించారు. అప్పట్లో వంతాద్ గవర్నర్ పదవికి రాజీనామాచేసి వచ్చిన డాక్టర్ చెన్నారెడ్డికూడా ఆపదవికిపోటీపడి వెంగళరావుకు కాంగ్రెస్ (ఐ)లో వ్యతిరేకులేరని అభ్యంతరం లేవదీయడంతో ఆపదవిని రాజశేఖర్ రెడ్డికి అప్పగించారు. ఆతర్వాత శ్రీమతి గాంధీ ఆహ్వానంపై శ్రీ వెంగళరావు కాంగ్రెస్ (ఐ)లో చేరారు. శ్రీ వెంగళరావు ఏసిసి అధ్యక్షుడుగా ఉన్నసమయంలో కానుఆయనకింద ప్రధాన కార్యదర్శిగా వుండడానికైనా సిద్ధంగావున్నానని ప్రకటించి శ్రీ వెంగళరావు వర్గం వహాయవహకారంతో ఏసిసి అధ్యక్షుడైన శ్రీ రాజశేఖరరెడ్డి ఏమాడటి తెప్పతగలేసి వట్టుగా ఏసిసి అధ్యక్షునవని తనకుమించి లోకుండా శ్రీయుతులు విజయభాస్కరరెడ్డి, భవనం వెంకటరాం తదితర నాయకుల సహాయంతో పదవిని కాపాడుకుంటూవచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌లో పార్టీని పటిష్ఠంచగలస్తోమత శ్రీ వెంగళరావునకే వుందని శ్రీమతి గాంధీ గుర్తించినప్పటికి రాష్ట్ర నాయకుల మూకతగాదాల కారణంగా ఆమె ఆయనను ఏ.పి.సి.సి. అధ్యక్షుడిగా నియమించలేదు పార్లమెంటు ఎన్నికలలో పరాజయంతర్వాత వెంగళరావును ఏ.సి.సి.కి నియమించాలని శ్రీ రాజీవ్ గాంధి అనుకున్నా కొందరు అగ్రనాయకుల ఒత్తిడి కారణంగా అలవి చేయలేకపోయారని అంటున్నారు. శ్రీ వెంగళరావును అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఏ.సి.సి. అధ్యక్షుడిగా నియమించివుంటే పార్టీ ఇంత అధ్వాన్న స్థితిలో వుండేదికాదని, మరో 50 సీట్లయినా గెల్చుకుని శ్రీ రామారావుకు 'అడకత్తెరలో పోక' పరిస్థితి కల్పించేదని రాజకీయ వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

ఏది ఏమైనప్పటికి శ్రీ వెంకటరావుకు ఏ.పి.సి.సి. కిరీటం పూలపాన్పు కాదు ఎంతో గురుతరమైన కార్యభారం ఆయన

—కొనసాగింపు 13 పేజీలో

మా హైదరాబాదు విలేఖరి

న్నాడు. 1983 ఎన్నికలనాటినుంచి తెలుగుదేశం పార్టీ చేతిలో వరుసగా వరుస ఓటములను చవిచూస్తూ దాదాపు అరు గంటిపోరుపున్నదనే స్థితిలో పార్టీవున్న తరుణంలో శ్రీ వెంగళరావును అధ్యక్షుడుగా నియమించడం గుర్తిలో మెల్ల మెదిపని వ్యాఖ్యానిస్తున్నారు. వెంగళరావును ఏసిసి అధ్యక్షుడుగా జేయాలనే ప్రయత్నం తానెటిదికారు. 1988 ఎన్నికలనాటినుంచి వెంగళరావును ఏసిసి అధ్యక్షుడుగా కాకుండా అడ్డువడ్డారు. వెంకటస్వామిని ఏసిసి అధ్యక్షుడుగా తొలగించి శ్రీ వెంగళరావును ఏసిసికి నియమించాలని శ్రీమతిగాంధీ భావించారు. అప్పట్లో వంతాద్ గవర్నర్ పదవికి రాజీనామాచేసి వచ్చిన డాక్టర్ చెన్నారెడ్డికూడా ఆపదవికిపోటీపడి వెంగళరావుకు కాంగ్రెస్ (ఐ)లో వ్యతిరేకులేరని అభ్యంతరం

నెల్లూరు సెంట్రల్ స్కూల్

రోహిణీ నగర్ (ముత్తుకూరు రోడ్డు) నెల్లూరు-524 003

PHONE : 4058

(సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, న్యూఢిల్లీ వారి పాఠ్యప్రణాళికలు మరియు బోధనాపద్ధతులకు లోబడుతున్న సంస్థ)

బాలబాలికల మానసిక వికాసాన్ని, సమగ్రమైన విద్యాభివృద్ధిని దృష్టిలోపెట్టుకొని వారి ఉజ్జ్వల భవిష్యత్తుకు బంగారుబాటలు వేయుటకు

1985 – 86 విద్యాసంవత్సరములోనికి

నెల్లూరు సెంట్రల్ స్కూలును రోహిణీనగర్ (ముత్తుకూరురోడ్డు) లోని ప్రశాంతమైన సువిశాలమైన ప్రదేశములోనికి మార్చబడుచున్నది.

JKG – SKG మరియు 1 నుండి 6 తరగతులవరకు అడ్మిషన్లు జరుగుచున్నవి

హాస్టలు వసతి కలదు. నెల్లూరు పట్టణములోని బాలబాలికలకు బస్సు మరియు వ్యాను సౌకర్యము కలదు.

గమనిక: 1. పూర్తి వివరములకు నెల్లూరు (కో-ఆపరేటివ్ సెంట్రలు బ్యాంకి వెనుక) గాంధీనగర్‌వందరి స్కూలు ఆఫీసునందు సంప్రదించండి.

2. నెల్లూరు (కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి వెనుక) గాంధీనగర్ వసతి మా స్కూలులో JKG & SKG తరగతులు నిర్వహించబడును.

-ప్రిన్సిపాల్, నెల్లూరు సెంట్రల్ స్కూలు.

చిట్టమూరు లక్ష్మీనరసారెడ్డి, ప్రెసిడెంటు. కె. యస్. రావు, సెక్రెటరీ,

ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషనల్ సొసైటీ - నెల్లూరు

ఉపఎన్నిక ఫలితాలు చాటుతున్న వాస్తవాలు

ఉపఎన్నికల ఫలితాలు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుకు ఇంగువ తినిపించినట్లు తెలుస్తున్నది. ఫలితాలను విశదంగా పరిశీలించిచూస్తే మొన్నటి ఉపఎన్నికల్లో ముఖ్యమంత్రి ప్రభావం, గ్లామర్ ఏమీ పనిచేయలేదనే వాస్తవం బోధపడుతుంది.

రాష్ట్రమంత్రులను కావలి, గుడివాడ, నల్లగొండ నియోజకవర్గాలకు కేటాయించి ధనబలం, పోలీసుబలగాల సహాయంతో రిగ్గింగ్ జరిపి ఎన్నికలు గెలవడానికి ఆయన వేసుకున్న పథకాలు చిత్తయిపోయాయని రాజకీయవర్గాలవారు వ్యాఖ్యానిస్తున్నారు. కావలిస్థానంలో 8 వేలకు పైగా ఓట్ల తేడాతో కాంగ్రెస్ చేతిలో ఓటమిపొందడాన్ని తెలుగుదేశంపార్టీ ఘోరమైన అవమానంగా భావిస్తుంటే నిరాశా నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న కాంగ్రెస్‌పార్టీవారు గెలుపుతో తలఎత్తుకొని తిరుగుతున్నారు. మార్చి ఎన్నికలలో నల్లగొండనుంచి 30 వేల మెజారిటీతో సాక్షాత్తు ముఖ్యమంత్రే గెలుపొందగా ఇప్పుడు ఆ స్థానాన్ని దావే తప్పి తన్ను లొట్టబోయినట్లుగా 8 వేల ఓట్ల మెజారిటీతో తెలుగుదేశం గెలుచుకున్నది. ఇది గెలవడం తెలుగుదేశం ఘనతేమీకాదు సి.పి.ఎం. పార్టీ హృదయపూర్వకంగా పనిచేయకపోతే ఇక్కడ

మా విలేఖరి
(హైదరాబాదు)

ఆ పార్టీ ఓటమి చవిచూచి ఉండేది. ఇక గుడివాడలో గెలుపు రామారావుది కానే కాదు. అక్షరపూర్తిగా రావి శోభనాద్రి చౌదరిదని అనుకోవచ్చు. శోభనాద్రి చౌదరి పార్లమెంటు ఎన్నికల సందర్భంలో రామారావుపై ఆగ్రహించగా అప్పుడు కాంగ్రెస్ (ఐ) ఆ నియోజకవర్గంలో 4500 ఓట్ల మెజారిటీతో గెలిచింది. పరిస్థితి గ్రహించి రామారావు చౌదరిని మచ్చికచేసుకొని అసెంబ్లీ ఎన్నికల్లో అక్కడనుంచి పోటీ చేసి 7500 ఓట్లమెజారిటీలో గెలిచారు. ఇప్పుడు రామారావును తలదన్నే విధంగా శ్రీ చౌదరి 21 వేల ఓట్ల మెజారిటీతో ఉపఎన్నికలో గెలిచారు. గుడివాడలో గెలిచినందుకు సంతోషపడవలసింది పోయి శ్రీ చౌదరికి తనకంటే ఎక్కువ మెజారిటీ వచ్చినందుకు రామారావు క్షోభపడుతున్నారని అంటున్నారు.

ఇకపోతే మక్తల్‌లో జనతా అభ్యర్థి శ్రీ వి. నరసిరెడ్డి అందరికంటే ఎక్కువగా 25 వేల ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఇక్కడ శ్రీ రామారావు ఆయన తరపున ప్రచారం చేశారు. అయితే శ్రీ రామారావు ప్రచారం చేయకపోయినా తక్కువ మెజారిటీతోనైనా శ్రీ నరసిరెడ్డి గెలిచేపరిస్థితి మక్తల్‌లో వుండింది. ఎందుకంటే నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో వున్న తన కులస్తుల (తెలగ) సహాయంతోనే శ్రీ నరసిరెడ్డిపై లోగడ రెండుసార్లు గెలిచిన కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి నరసింహనాయుడు ఈసారి తనకులస్తుల అసంతృప్తికి గురయ్యారు. వారంతా నరసింహనాయుడును కాదని నరసిరెడ్డికి ఓట్లు వేశారు. ఈ పరిస్థితి పార్లమెంటు ఎన్నికల సమయంలో అక్కడ స్పష్టమైపోయింది.

పినాకిని తీరం

ప్రధాని రాజీవ్. జనార్దనరెడ్డి

శ్రీ జనార్దనరెడ్డి 30 తేది ఢిల్లీలో ప్రధాని రాజీవ్ గాంధీని కలుసుకున్నట్లుంది.

సంభాషణల వశం తెలియదు కాని జనార్దనరెడ్డిగారిలో సంతోషం ఉత్సాహం తొణికిసలాడుతున్నట్లున్నాయి, అదీ సంగతి!

రికార్డు సృష్టించడానికట!

కలెక్టరు కుమారి సుజాతారావు గారిని గూర్చి గతవారం వ్రాసినదానిపై ఒకరంటున్నారుగదా-

“ఆమెకు శాశ్వతంగా నెల్లూరులోనే వుండిపోవాలనే కోర్కె ఏమీ లేదు, మరో పదిహేను రోజులో ఏమో పనిచేస్తే, ఇప్పటికి ఎక్కడా ఏ కలెక్టరూ ఒక చోట ఇంతకాలం పనిచేయనన్నిరోజులు చేసినట్లవుతుందట; అంటే కలెక్టరు గిరికి సంబంధించి సుజాతారావుగారు రికార్డు సృష్టించినవారవుతారట; ఆ కీర్తికోసం ఆమె నెల్లూరును అంటిపెట్టుకొనివుంది కాని; మరే కారణంతోనూ కాదు” -ఇదీ ఆవ్యక్తి ఇచ్చిన సంజాయిషీ!

చరిత్ర సృష్టించడానికైతే మనమూ సంతోషిద్దాం!

నాయుడుగారు అజ్ఞాతవాసా?

జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మవ్వేల వెంకటరత్నంనాయుడుగారి రాజకీయ అనుబంధాలేమిటి? ఆయన కాంగ్రెస్‌లో వున్నాడా, లేదా? జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడుగా కొనసాగుతున్నాడా, లేదా? మరేదైనా పార్టీతో సంబంధం ఏర్పరచుకున్నాడా, లేక అసలు రాజకీయాలనే త్యజించి అజ్ఞాతవాసి అయినాడా?

ఇవన్నీ నాలో ఉత్పన్నమవుతున్న ప్రశ్నలు కాదు, నాలో కలుగుతున్న అనుమానాలు కాదు. ఎన్నికల ఓటమి అనంతరం నాయుడుగారు చేసిన ప్రకటన తర్వాత ఆయన ఏమి చేస్తున్నాడు! ఎక్కడున్నాడు, ఆయన రాజకీయాలేమిటో తెలిసికోవాలనే కుతూహలం పెక్కుమందిలో ద్యోతకమవుతుంది. కాని ఈ ప్రశ్నలకు, అనుమానాలకు సమాధానంచెప్పడానికి నావద్ద ఏమీ సమాచారం లేదు.

ఎన్నికల తర్వాత ఆయన కనపడలేదు; పత్రికా ప్రకటనద్వారా తెలుసుకోవడం తప్ప జిల్లా కాంగ్రెస్ అధ్యక్షతకు వ్రాతపూర్వకంగా రాజీనామా ఇచ్చినట్లు దాఖలా ఎక్కడా లేదు; తిరిగి తెలుగుదేశం పక్షాన కావలిలో ఆ పార్టీ అభ్య

—కొరవ 10వ పేజీలో

పవిత్ర పినాకినీ నదీతీరమున జన్నవాడ క్షేత్రములో వేంచేసియున్న

శ్రీ మల్లికార్జునస్వామి-శ్రీ కామాక్షితాయి అమ్మవార్ల దేవస్థానము

✷ బ్రహ్మోత్సవ ఆహ్వానము ✷

10-5-1985 తేది మొదలు 20-5-85 తేదీవరకు

15-5-85 తేది హంసవాహనము
రాత్రి 10 గంటలకు శ్రీ శ్రీనివాస నాట్యమండలి శ్రీ పి. వరిభాకరరావు, శ్రీ ఖుద్దూస్ ట్రూపు, కోవూరు వారిచే
హరిశ్చంద్ర నాటకము

16-5-85 రావణసేవ
రాత్రి 8 గం॥కు కుమారి కంచెర్ల గౌరి కృష్ణమూర్తిగారిచే కూచిపూడి నాట్యప్రదర్శనము రాత్రి 10-30 గంటలకు శ్రీ కవిశంకర నాట్యమండలి శ్రీ పి. రామరాజు ట్రూపు, రాజమండ్రి వారిచే
శ్రీకృష్ణ తులాభారము నాటకము

17-5-85 వెండి నందిసేవ
రాత్రి 10 గం॥కు శ్రీ వేణుగోపాల నాట్యమండలి శ్రీ పి. చిదంబరం ట్రూపు తణుకు వారిచే
సామ్రాట్ రావణ నాటకం



18-5-85 రథోత్సవము
రాత్రి 10 గం॥కు శ్రీ కవిశంకర నాట్యమండలి శ్రీ పి. రామరాజు ట్రూపు రాజమండ్రి వారిచే
రతీమన్మథ ఉచిత నాటక ప్రదర్శనము

19-5-85 ఉ॥ 10 గం॥కు కళ్యాణోత్సవం
సాయంత్రం తెప్పోత్సవం
రాత్రి 10 గం॥కు శ్రీ పూర్ణశ్రీ నాట్యమండలి, తెనాలి శ్రీ ఎ. వెంకటేశ్వరరావు(ఎ.వి. సుబ్బారావుగారి కుమారుడు) శ్రీ డి. వెంకటసర్పునాయుడు (రాయలసీమ. రత్నం) ట్రూపు వారిచే
గయోపాఖ్యానము నాటకము

20-5-85 ఏకాంతసేవ
రాత్రి 10 గంటలకు శ్రీ వల్లూరు వెంకట్రామయ్యచౌదరి పురిణి రాఘవయ్య ట్రూపు వారిచే
బాలనాగమ్మ ఉచిత నాటక ప్రదర్శనం

బ్రహ్మోత్సవ కాలములో ప్రసిద్ధ నాదస్వర విద్వాంసులచే కచ్చేరీలు, విద్యుద్దీపాలంకరణ, బాణసంచా వేడుకలు జరుపబడును.
భక్తులెల్లరు శ్రీ స్వామి, అమ్మవార్ల బ్రహ్మోత్సవములో పాల్గొని శ్రీవార్లను దర్శించి, సేవించి తీర్థప్రసాదములు స్వీకరించి
శ్రీ మల్లికార్జునస్వామి శ్రీ కామాక్షితాయి అమ్మవార్ల కృపాకటాక్షములకు పాత్రులై తరించకోరుచున్నాము.

-దేవస్థాన పాలకవర్గము

జమీన్‌రైతు

ఏమి మునిగిపోయింది?

30 తేదీ సమావేశమైన ఆంధ్రప్రదేశ్ శాసనసభ శాసనమండలిని రద్దుచేయవలసిందిగా రెండవసారి కోరుతూ తీర్మానించింది. కౌన్సిల్ వుంచవలసిన దాన్ని గూర్చి ప్రస్తావించడంలేదు; కౌన్సిల్ రద్దుకు ప్రధాని రాజీవ్‌గాంధి సమ్మతించి పార్లమెంటుచేత ఆమోదింపజేసి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు తన పంతం నెగ్గి చెక్కగలిగాననిపించి తన హయాంలో ఆంధ్రకాంగ్రెస్ వాదులను రెండవసారి అవమానానికి, ఆవేదనకు గురిచేసినా విమర్శించకపోవడంలేదు.

కాని రాష్ట్రాన్ని కలవరపరుస్తున్న, ప్రజలను దురవస్థల పాల్జేస్తున్న సమస్యలు అనేకం వుండగా, వాటన్నిటిని వెనక్కు నెట్టి, అసలు సాంప్రదాయ విరుద్ధంగా కూడా ముందు ప్రకటించకుండా మిత్రపక్షాలు కోరినా, నెత్తినోరు బాదుకున్నా, వారి సలహాను పెడచెవినిపెట్టి ఆ సమస్య ఎవరినీ చర్చకు తీసుకోకుండా, శాసనసభను పొడిగించకుండా, కౌన్సిల్ రద్దు తీర్మానంతో సభను నిరవధికంగా వాయిదా వేయవలసిన అవసరం ఏమి కలిగింది? కౌన్సిల్ రద్దుకు ఏమి మునిగిపోయింది? అనేవే ప్రశ్నలు. కౌన్సిల్‌కు సంవత్సరానికి 88 లక్షలు ఖర్చవుతున్నదట; అది మిగిలించడానికట రద్దు తీర్మానం; కొబ్బరిచెట్టు ఎందుకు ఎక్కావంటే దూడ గడ్డికి అన్నట్లుగావుంది ఈ సమాధానం. ఒక్క కౌన్సిల్ రద్దు తీర్మానంకోసం శాసనసభ సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి ఎంత ఖర్చయింది? ఇటువంటివి పొదుపు పద్దుక్రిందకు రావా? రామారావుగారికి తెలుసుకున్నది: జరుపుకొంటున్నారు; జరిగినన్ని రోజులు ఇంకా జరుపుకుంటారు. ముఖ్యమంత్రి వైఖరికి, విధానాలకు సంబంధించి ఇక ఆ విధంగా అనుకొని సరిపెట్టుకోవడం మర్యాద.

నాలిక తడుపుకోడానికి నీళ్ళు లేవు; దుర్భిక్షం, పండించిన ధాన్యానికి ధర లేక, అన్నిరకాల పన్నులు, బిల్లులు, శిస్తులు, రుణాలు బకాయీల వసూళ్ళ ముట్టడితో రైతు దిక్కుతోచని స్థితి. ప్రజారోగ్యానికి తగిన వసతులు లేవు; ప్రాజెక్టులకు పైసలు లేవు; జీవితావసర వస్తువుల ధరలు అదుపుతప్పి, జీవితాలు దుర్భరమయ్యాయి; శాంతిభద్రతల పరిస్థితి మరీ మరీ క్షీణించింది; ఎం.ఎల్.ఎ. ప్రాణానికి పట్టపగలే భద్రత లేకుండా పోయింది.

అందోళన, అలజడి కలిగిస్తున్న ఇటువంటి సమస్యలు అసంఖ్యాకం. ఇటువంటి సమస్యలను గూర్చి చర్చించడానికి శాసనసభ్యులకు అవకాశం కల్గించకపోవడాన్ని ఏమనుకోవాలి? వీటన్నిటికంటే కౌన్సిల్ రద్దు అంత ప్రధాన సమస్యా? ఆ క్షణానికి క్షణం పరిష్కరించవలసిన ప్రమాదకరమైన సమస్యా? వాయిదా వేస్తే మునిగిపోయే సమస్యా? రామారావుగారి దుందుడుకు విధానాలను ప్రజలే గ్రహించాలి.

పాలిటెక్నిక్ ఎంట్రన్స్

3వ బ్యాచ్ మే 6తేది 4వ బ్యాచ్ మే 9

గత సంవత్సరం నెల్లూరు జిల్లాలో 63 మంది విద్యార్థులు సీట్లు పొందిన ఏకైక శిక్షణాలయం.

వారం వారం టెస్టులు, అసైన్‌మెంటులు

తెలుగు ఇంగ్లీషుమీడియంలలో విడివిడిగా శిక్షణ

బాలికలకు ప్రత్యేకమైన బ్యాచ్ కలదు.

హాస్టల్ వసతి కలదు.

ప్రిన్సిపల్ : ఆదిత్య

కాలేజి ఆఫ్ మ్యాథ్స్ & సైన్స్

రామలింగాపురం 2వ వీధి, నెల్లూరు-3.

నాగార్జున రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి ఎంట్రన్స్ పరీక్షలకు శిక్షణ యివ్వబడును.

కావలి ఓటర్లకు జేజేలు!

కావలి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం పొందిన శ్రీ కలికి యానాదిరెడ్డికి నా హృదయపూర్వక అభినందనలు.

మంత్రులందరును, శాసనసభ్యుల సైన్యాన్ని, ఇతర అన్నిరకాల నికరమైన దౌర్జన్యశక్తులను తన స్వశక్తితో ఎదిరించి అధికారపక్ష దురహంకారులకు ఘోరపరాజయం చవిచూపించి చివరకు ముఖ్యమంత్రి రామారావునే ఓడించాడు యానాదిరెడ్డి. అటువంటి యానాదిరెడ్డిని "నెల్లూరు టైగర్" అని పిలవడం సముచితంగా వుంటుందని నా అభిప్రాయం.

యానాదిరెడ్డి నిగర్వి, ధనవంతుడైనా లేకున్నా పల్లెజనంమధ్య వుండేమనిషి. అందువల్లనే యానాదిరెడ్డికున్న ప్రజాభిమానం, ప్రజాదరణ అసాధారణమనే చెప్పాలి. ఆ ప్రజాసాన్నిహిత్యమే యానాదిరెడ్డికి మొన్న ప్రతిష్ఠాకరమైన విజయాన్ని చేకూర్చింది.

పొల్లుఇస్కపల్లి —శ్రీనివాసులు

జేజేలు

కాంగ్రెస్‌కు అఖండవిజయాన్ని చేకూర్చి, తెలుగుదేశానికి, దాని నాయకులకు కనువిప్పు కలిగించిన కావలి నియోజకవర్గం ఓటర్లకు జేజేలు చెప్తున్నాము; జిందాబాద్ అంటున్నాము.

అంతమంది మంత్రులు, అధికార ప్రముఖగణమంతా అక్కడ మకాంవేసి అధికారాన్ని దుర్వినియోగంచేసినా, ముఖ్యమంత్రిగారే స్వయంగావచ్చి ప్రచారంచేసినా కావలి ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థినే గెల్పించారంటే అది తెలుగుదేశానికి ఒక గుణపాఠం. ఆ నియోజకవర్గంలో యానాదిరెడ్డిపట్ల కాంగ్రెస్ సంస్థపట్ల ప్రజలకువున్న అభిమానానికి

జనవాణి

నిదర్శనం. కావలి ఓటర్లకు నా అభినందనలు.

కలిచేడు — షేక్ మహబూబ్‌బాషా

రామారావుకు ఎదురుదెబ్బ!

కావలిలో కాంగ్రెస్ విజయం, తెలుగుదేశం ఓటమి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుగారికి ఎదురుదెబ్బ; ఇందులో అణుమాత్రం అనుమానం లేదు.

ఇక్కడ ఓటమి అభ్యర్థి వెంకట నారాయణదికాదు; ముఖ్యమంత్రి రామారావుగారిదే. విచ్చలవిడిగ ప్రభుత్వం వినియోగించినట్లు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ యానాదిరెడ్డిని ఓడించడానికి ఎంతమంది మంత్రులు, ఎందరు ఎం. ఎల్. ఏ. లు, ఎందరు ఎం. పి. లు, ఎందరు ని. ఐ. పి. లు, ఎంత అధికార మోహరింపు? ఇదంతా చాలనట్లు ఆఖరున ముఖ్యమంత్రిగారి సుడిగాలి పర్యటన;

రామారావుగారు ప్రజలను గొర్రెల క్రింద జమకట్టారు; తన చెప్పునుపెట్టి గెల్పించగలననేంత దురహంకారాన్ని ప్రదర్శించారు. కావలి నియోజకవర్గం ఓటర్లు తాము గొర్రెలంకామని పరిణతి చెందినవారమని రుజువుచేశారు; రామారావుకిది ఎదురుదెబ్బ తీశారు. తెలుగుదేశం పతనానికి కావలి ఫలితం నాంది అని గ్రహించాలి.

అల్లూరు —సి. జి. రాజు

—కొత్త శివపేటలో

SUGUNA

అత్యుత్తమమైన మోటార్లు

సుగుణా

మన్నికగల పంపుసెట్లు,

సుగుణా

Phone: 5189 Res. 5152

M/s మూర్తి ఇంజినీరింగ్ కం.

మునేదారుపేటరోడ్డు, నెల్లూరు-1.

రాజేశ్వరి స్టీల్స్

హోల్‌సేల్ ఇనుపవ్యాపారము

డీలర్స్ : రాశి సిమెంటు

శిలామహల్ ప్రక్కన

నెల్లూరు - 524 003

ఫోన్: Off. 3732-3727

మావద్ద టార్‌స్టీల్స్, ఆంగ్లేరులు, రౌండ్స్, సిమెంటు హోల్‌సేల్‌గా సరసమైన ధరలకు లభించును. వెంటనే సంప్రదించండి.

శుభాకాంక్షలు



మా స్నేహితుడు

డా॥ వి. శ్రీనివాసులురెడ్డి

M.S ,D O, D. O., (Dublin), F.A,M S, (Vienna)
F,R S H (London)

Consulting opthalmic Surgeon (కంటివైద్య నిపుణుడు)

12 సంవత్సరాలుగా ఐర్లండు, ఇంగ్లాండు, వియన్నాలలో కంటివైద్యంలో అపార నిపుణతను అనుభవాన్ని సంతరించుకొని స్వదేశానికి తిరిగివచ్చి మద్రాసు నుంగంబాకంలో

రాజాస్ పోలిక్లినిక్ అండ్ నర్సింగ్ హోమ్ లో

నేత్రచికిత్స ప్రారంభించిన శుభసందర్భమును పురస్కరించుకొని మా హృదయపూర్వక శుభాకాంక్షలు అందచేస్తూ మన ఈ సదవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా కోరుచున్నాము.

A V Reddy, B E.,
Deputy General Manager
B H P V, Visakhapatnam

I G Reddy,
M.Sc,P.Hd, Hyderabad

K. Harinarayana Reedy
Correspondent
Vidyaniketan
E M. School, Nellore

V. Mohan Reddy B.Sc,
B L, Visakhapatnam

K. Ramakota Reddy
Latha Theatre, Kavali

K, Venka Reddy
Venkateswara Theatre
Kavali

Dr. P. Krishnaprasada Reddy, F.R.C.S.,
Achutha Nursing Home
Ongole

K. Prasannakumar Reddy
F.R C.S,
Appolo Hospital, Madras

Dr. N, Ramachandra-Chowdary M.B B S., (D.C.H.
England

Prof. D. L, Reddy
M S, D. O.,
Hyderabad

Dr. K. C, Reddy,
M. Sc., P. hd
Registrar. Central University, Hyderrbad

B Jayarami Reddy
M. A., L.L B, B. Ed.
Kotapolur

S. Dayakara Redddy
Proprietor,
Hotel Anand (Non-Veg.)
56-South Bogh Road
Madras-17.

కోటమ్మ దేవత పేరుతో వెలసిందేనా కోట గ్రామం?

ఊరు-పేరు
వావింటపర్తి కృష్ణరావు

కోట అనే పేరుగల గ్రామాలు దేశంలో అక్కడక్కడా చాలా వున్నాయి. రాజపుటానాలో 'కోట' అనే ప్రదేశ సంస్థానముండేది, స్వాతంత్ర్యానంతరం, అది రాజస్థాన్‌లో విలీనమైంది. నీలగిరిజిల్లాలో కోటగిరి అనే వూరుంది. మన జిల్లాలో, వాకాడు తాలూకాలో 'కోట', సూళ్ళూరుపేట తాలూకాలో కోటపోలూరు అనే గ్రామాలున్నాయి. కోట సంస్కృత పదము. అంటే దుర్గము, దుర్గాదేవి. కోటమ్మ అనే మాటకు అర్థం దుర్గము వలె కోటవలెరక్షించుదేవత అని. కోటయ్య, కోటమ్మ, కోటారెడ్డి అని పేర్లు పెట్టుకున్నవారు ఎక్కువమంది వున్నారు.

వాకాడుతాలూకా కోట

ఈ వూరిలో కోటమ్మ దేవాలయముంది. ప్రతి గ్రామములో ఏదో ఒక పేరుతో వెలసిన గ్రామదేవతే కోట గ్రామములో కూడా కోటమ్మగా వెలసింది. ఈమెను తొండవాయిలో ముండాదేవియని, కలువాయిలో కలువాయమ్మ అని, మంగుటూరులో మంగళేశ్వరి యని అంటారు. బ్రిటిష్‌వారు ప్రకటించిన "The manual of Administration in the Madras Presidency" అనే పుస్తకంలో కోట ప్రస్తావన వుంది. "Kota(San)-fort, the temple of Kotamma was built by Tondaman"

తొండ మండలము

పల్లవ రాష్ట్రమునకు తమిళమున తొండై రాష్ట్రమని పేరు. ఇప్పటి నెల్లూరు మండలములోని దక్షిణభాగము, చెంగల్పట్టుజిల్లా అంతా, ఉత్తర ఆర్కాటు జిల్లాలో కొంతభాగము యీ తొండమండలములో చేరివుండినవి. పల్లవుల చరిత్ర గురించి, చరిత్రకారుల మధ్య అనేక అభిప్రాయాలున్నాయి. అవి యిప్పుడు యిచ్చట చర్చించలేము. నేను పుదుక్కోట మాజీ సంస్థానాధీశులను తొండ

—కొరవ 11వ పేజీలో

మొలగొలుకా, మలకెలకా?

యరమాక అదిశేషారెడ్డి

డాక్టర్ అచ్చిరెడ్డిగారు నెల్లూరు మొలగొలుకు వడ్లను గురించి శాస్త్రీయంగానూ, రికార్డెడ్ ఎవిడెన్స్‌తోనూ జమీన్‌రైతులో ప్రకటించిన వ్యాసం 19-4-85 చాలా ఆసక్తిదాయకంగా వుంది. మొలగొలుకు వడ్ల వందసంవత్సరాల చరిత్రను పాఠకులకందజేసినారు అచ్చిరెడ్డిగారు. వడ్లకు రెడ్లకు లెక్కలేనన్ని పేర్లున్నాయనే సామెతకూడా ఒకటుంది. అసంఖ్యాకంగా వున్న వడ్లజాతుల్లో మొలగొలుకు (మలకెలకు) ప్రత్యేకస్థానాన్ని సంతరించుకొన్నది.

ఈ మొలగొలుకులపైరు ఏ ప్రదేశాన్నుండి, ఏ ప్రదేశానికి వచ్చిందో దీన్ని మొదటిసారిగా ఎవరు ప్రవేశపెట్టారో కూడా మనకు ఖచ్చితంగా తెలియదు. సాహిత్యంలో; ప్రత్యేకించి వ్యవసాయ సాహిత్యంలో కొన్నికొన్ని వడ్ల పేర్లు మనకు కనపడుతున్నా మొలగొలుకుల ప్రస్తావన మనకు కనపడదు.

వ్యవసాయసాహిత్యం, సామెతలను గురించి విశేషంగా పరిశ్రమించిన, నేదునూరి గంగాధరంగారుకూడా మొలగొలుకులను గురించి, దీన్ని పుట్టుపూర్వోత్తరాల గురించి యేమీవ్రాయలేదు. దక్షిణ భారతదేశంలో నెల్లూరురైస్ అంటే మొలగొలుకు బియ్యం అనే అర్థంలోనే ప్రసిద్ధికెక్కింది. ఉత్తరదేశంలో కూడా నెల్లూరురైస్ అంటే చాలామందికి తెలుసు. ఆరునెలల పంటయిన యీ మొలగొలుకుపైరు దేశవ్యాప్తంగా ప్రఖ్యాతిచెందిందంటే దీనిలోని రుచి, సని యిందుకు కారణం.

కవికోకిల దువ్వూరి రామరెడ్డిగారు, దీనికి "మలకెలకు" అని పేరుపెట్టారని, ఇదే సరియైనపేరని ఆయన అనేవారని ఆయన స్నేహితులు ఆయనతో పరిచయమున్నవారు చెపుతారు. మలకెలకే సరియైనపేరని మనం అనుకోవచ్చును. "మల" అంటే కొండ, తిప్ప, అడవి అని అర్థం, "కెలకు" అంటే, సమీపం, దగ్గర అని అర్థం. కొండల అడవుల సమీపంతో సెలయేళ్ళుపారే నెమ్ము కల ప్రదేశాల్లో నైసర్గికంగా యీ మొలగొలుకు మొదటి పైరుఅయివుండవచ్చని అనుకోవడంలో అతిశయోక్తి యేమీలేదు. కవికోకిలకూడా యిదే అర్థం చెప్పేవారని ప్రతీతి. మలకెలకే సరియైనమాట. "మొలగొలుకు" అనేమాటలో భాషాపరంగా అర్థమేమీలేదు. "మలకెలకు" వాడుకలో మొలగొలుకుగా మారిపోయి అదేపేరు రూఢిఅయి వుండవచ్చును, అడవుల్లో. కొండలదగ్గిర పెరిగిన యీ పైరుని, అడవుల్లోనివసించేటివారు దీన్ని ఆహారనిమిత్తం పైరుచేసి అభివృద్ధిచేసి వుండవచ్చుకూడా. ఇంతకంటే దీని పుట్టుపూర్వోత్తరాలు మనకు దొరకవు.

దీన్నిబట్టి మలకెలకుకు చాలా ప్రాచీనత వుంది. కొండల్లో కోనల్లో సంచరించిన ఆదివాసులకు దీన్ని గురించి తప్పక తెలిసివుంటుంది. డాక్టరు అచ్చిరెడ్డిగారన్నట్లు మనకు తెలిసింది దీని నూరుసంవత్సరాల చరిత్రే. అది వుంది, మలుపుంది, వడ్లెలకు రాకముందు మలకెలకుకు శతాబ్దాల వయస్సు తప్పక వుండితీరుతుంది. ఇది ఊహాగానమేమీకాదు.

నూరుసంవత్సరాలతర్వాత ప్రకటించబడ్డ నిఘంటువుల్లో, మొలగులికి, మొలగులుకులు, మొలకొలుకులు అనే పేర్లున్నా. వీటన్నిటికి "మలకెలకే" మూలరూపమని ఒప్పుకోకతప్పదు. మొలగొలుకు వడ్లగురించి 'జమీన్‌రైతు' పాఠకుల్లో జిజ్ఞాస కలిగించిన డాక్టరు అచ్చిరెడ్డిగారు అభినందనీయులు.

మొలగొలుకుకు సంబంధించిన శ్రీ అదిశేషారెడ్డి డాక్టర్ అచ్చిరెడ్డి గారి వ్యాసమే చదివినట్టున్నారు. ఆ చర్చకు ప్రేరకమైన 29-?-85 సంచికలోని వ్యాసాన్ని కూడా ఒకసారి చదువడం బాగుంటుంది. -సం.



మహికో విత్తనాల విశిష్టతలు:
* వంశ శుద్ధత-అత్యంత నాణ్యమైన మూల విత్తనాల నుండి ఉత్పత్తి చేయబడినవి. * భౌతిక శుద్ధత. * మొలకల అధిక్యత. * శక్తివంతమైన పెరుగుదల. * శిలీంధ్రనాశినులు మరియు క్రిమి కీటకనాశినులతో శుద్ధి చేయబడినవి. * నిపుణుల పర్యవేక్షణ క్రింద ఉత్పత్తి చేయబడి నిరంతర మరియు పరీక్షల తర్వాత మంజూరు చేయబడినవి.

Quality Seed **mahyco**® Seed

మహారాష్ట్ర హైబ్రిడ్ సీడ్స్ కంపెనీ లిమిటెడ్ హె. ఆఫీ. నం. 27. సర్దార్ పటేల్ రోడ్, జాల్నా-431 203.

పోటీలేని లాభసాటి వ్యాపారమునకు

పెట్టుబడి పెట్టగల పార్టనర్ కావలెను

చీరలు, లుంగీలపై ఆధునాతన పద్ధతులతో ప్రింటింగ్ చేయుటకు కావలసిన పెద్ద ఇతర పరికరాలు సిద్ధముగా వున్నవి. ఉత్సాహవంతులైనవారు క్రింది అడ్రసులో సంప్రదించండి.

ఇ. ఎల్. గ్రాఫిక్స్
20/299, లాలాకోట (వీరశైవసత్రం ప్రక్కన)
మూలాపేట, నెల్లూరు-3.

For Excellent & Efficient Education

MANJUNATH ENGLISH MEDIUM SCHOOL

NEAR VIJAYAMAHAL GATE
NELLORE - 524 001

GLASSES FROM

L. K. G. TO V Class

Teaching in
FNGLISH & TELUGU MEDIUM

Admissions from 2-5-85

Located at the Heart of the Town. No trouble for conveyance. Auto. Ricksha fecility is Provided. You can be free from worry, if the child is entrusted to us.

For ethor details you are welcome,

V. SATYANARAYANA
(Ex-Head Mastr, Kodavalur)
Correspondent & Scoretary.

పల్లెలమీద రెవిన్యూశాఖ దండయాత్ర?

పల్లెలమీద రెవిన్యూశాఖ దండయాత్ర ప్రారంభించిందా? రెవిన్యూ సిబ్బంది తాలూకా ఆఫీసు కుర్చీలు వదలి పల్లెలంటూ పల్లెల దారి పట్టారట. మండుటెండలో, సాయంత్రానికి మొహం పీల్చివేసే వడ గాడ్పులు హాయిగా, చల్లగా నీడన కూర్చుని తమతోపాటు తెచ్చుకున్న ప్రజ

పెట్టుకోవలసిందే కాని. భూమిమీద అస్తి గలిగిన అధికారి ఎవ్వరూ లేరు.

ఈకొరతను తీర్చడానికి తాలూకా సిబ్బంది మంతా తాలూకా సిబ్బందిని గ్రామాలకు కదలమన్నాదట కలెక్టరమ్మ. వెనుకబడి పోయిన రెవిన్యూ కార్యకలాపాలని టి.. చేయమని ఆదేశించిందట వారుచేయ

❖❖❖ జిల్లా వార్తలు ❖❖❖

అను కూర్చుమని చెప్ప మర్యాదకూడా తెలియకుండా తీరిగా దర్జాగా కూర్చొని వుండే ప్రభుత్వ సిబ్బందిని పల్లెలకు పోయి ప్రతి ఒక్కరి గడప తొక్కి పని చేయమంటే అయ్యో అనిపిస్తున్నది, వీరికి ఇంతకంటే శిక్ష వేరే ఎందుకు అనిపిస్తున్నది.

రామారావుగారి మూర్ఖపు పుణ్యమా అని గ్రామ స్థాయిలో రెవిన్యూ కార్యకలాపాలు స్తంభించిపోయివున్నాయి. ఏ రికార్డు లేదు ఏ వివరమూ చెప్పగలిగే వారు లేరు, ఏమి జరుగుతున్నది తెలిసినవారు లేరు, అంతా అస్తవ్యస్తమై పోయింది, అంధకారమైపోయింది. అక్కడక్కడ విలేజి అసిస్టెంట్లను నియమిస్తే వారి కాపురం టౌన్లలోనే, పల్లెలకు చుట్టపుచూపుగా ఎప్పుడొచ్చిపోతారో ఏమో తెలియదు రెవిన్యూ ఇన్స్పెక్టర్లున్నారు, వారికి గ్రామాల్లో వుండే దీర్ఘ మంచి చెడ్డలు చూడటానికి సైతం చాలదు। ఒక సర్టిఫికేటు కావాలన్నా, ఒక సర్టిఫికేటు కావాలన్నా దేవుడికి దరఖాస్తు

వచ్చిన పనులు ఏవేవో అస్పష్టంగా తెలియదు, సిస్తులకింద బకాయిలు, ఇండ్లస్థలాలు, బంజరు భూములు, ఒక్కటేమిటి సకలమూ చూడాలట ఈ వుద్యోగులు. ఒక్కమాటలో చెప్పాలంటే గ్రామ స్థాయిలో రెవిన్యూశాఖను పూర్తిగా పునరుద్ధరణ చేసివేయాలన్నమాట.

గ్రామాల మొహం తెలియని ఈ సిబ్బంది ఏమిచేయగలుగుతుంది అంటే పీకి పోయి పూడగొట్టబడిన పాత గ్రామాధికార్ల సహాయ సహకారాలనపేక్షించి తమపని చక్కబెట్టుకుంటారట. ఎంత సిగ్గుమాలినవారైతే మాత్రం పర్మనెంటుగా వీధులపాల్జేయబడిన గ్రామాధికార్లు ఎట్లా సహకరిస్తారు అని మీరు సందేహించవలసిన అవసరంలేదు; కక్కుర్తిపడేవాళ్ళు కొందరుంటారు।

కలెక్టరమ్మ చేయిస్తున్నపని మంచిదే. కాని సిస్తూ బకాయిలు, విద్యుచ్ఛక్తి బిల్లులు, సొసైటీ బాకీలు, ప్రభుత్వ లోను, పంచాయతీ ఇళ్ళ పన్నులు.... ఇవన్నీ కట్టమని ఒక్కసారి రైతు

గొంతుమీద కత్తి పెట్టడం ఎంతవరకు ధర్మమో, న్యాయమో ఆలోచించవలసి; రైతుకు ఒకేసారి గొంతు నివకవద్దని కోరుతున్నాము

ఆత్మకూరు అవసరాలు - ముఖ్యమంత్రికి నివేదిక

మంత్రాలకు మామిడికాయలు రాలినట్లు, నివేదికలకు పనులయ్యేట్లుంటే ఆత్మకూరు తాలూకా భూతల స్వర్గం కావాలి; కాని సభ్యులు డాక్టర్ సుందర రామరెడ్డిగారి నవ్వుచూసి తెలివిగల మనిషి అనుకుంటారు; కాని కార్యశూరుడు, హైదరాబాదుకు పోతే ఒక్క క్షణం వూరుకుండరు, కాలికి బలపం కట్టుకొని ఓపిగ్గా ప్రతి ఆఫీసు ప్రదక్షిణం చేస్తారు; పనులు సాధిస్తారు;

మొన్న ముఖ్యమంత్రి రామారావు గారిని కలుసుకొని ఒక నివేదిక సమర్పించారట. తుపానువల్ల గండ్లు పడిన

—కొసవ 7 వ పేజీలో



21 తేది నెల్లూరులో జరిగిన ఆర్. ఎం. ఎస్. నాల్గవతరగతి వుద్యోగుల మహాసభలో ప్రసంగిస్తున్న ప్రాసనసభ్యుడు జక్కా వెంకయ్య-డి. రామసుబ్బారెడ్డి, ఎం. సుబ్బారావు, ఇండియన్ బ్యాంకి ఏజంటు ఎస్. ఎన్. శర్మ, డివిజనల్ ప్రెసిడెంటు మురళీకృష్ణ. సెక్రెటరి ఎ. వి. రమణగార్లనుకూడా చిత్రంలో చూడవచ్చు.

"భవిష్యత్ నాయకత్వానికి విద్యార్థులు సిద్ధంకావాలి"!

కాలేజీలు. హైస్కూళ్ళ వార్షికోత్సవ వార్తలు విశేషంగా వస్తున్నాయి. కాని స్థలాభావంతో చెయ్యి ముడుచుకోవలసి వస్తున్నది.

నర్రవాడ కాలేజి

నర్రవాడ డిగ్రీ కాలేజి వార్షికోత్సవం 10 తేది జరిగింది, ప్రిన్సిపాల్ శ్రీ పి. విశ్వనాథశర్మ అధ్యక్షించారు, శ్రీ ఆర్. వి. రామాంజనేయులు స్వాగతించారు, ముఖ్య అతిథిగా కూడా ఎం. ఎల్. ఏ.

—కొసవ 7 వ పేజీలో

శుభాశీస్సులు

యువకుడు, శస్త్ర చికిత్సానిపుణుడు

డా. టి. మురళీకృష్ణ, యం. బి.. బి. యస్., ఎం. ఎస్. (జనరల్)

2-5-85 తేది నెల్లూరులో మద్రాసు బస్టాండుఎదురు వహాబ్‌పేటలో

అశ్విని క్లినిక్

ప్రారంభించిన శుభసందర్భములో వారికి మా హృదయపూర్వక శుభాశీస్సులు అందజేస్తున్నాము.

డా. వి. భుజంగేంద్రరావు B. A., M. B., B. S.,
డా. కె. యస్. జి. హెబ్బార్ (Z O Vienna) Eye Surgeon,
డా. కె. లలిత హెబ్బార్ M. B., B. S., D. G. O.
డా. టి. వి. కోటేశ్వరరావు, M. B., B. S., M. D.
దిలీప్‌కుమార్ M. Sc., (Ag.)

తోటపల్లి రత్నయ్య
వి. జి. ప్రసాద్ B. A., B. L.,
పి. గోపాలకృష్ణ B. A., B. L.,
రవీంద్రనాద్ B. Sc., D. C., R. S.,
వల్లటూరుకొండయ్యనాయుడు

నెల్లూరు ముచ్చట్లు

విహారి ... విహార్మకుడు

పెరిటోనియల్ డయాలిసిస్

గుండెపోటులకు సంబంధించిన చికిత్సలో నేడు, పెరిటోనియల్ డయాలిసిస్‌లో కూడా నెల్లూరులో సింధూర నర్సింగ్‌హోం, దాని అధినేత డాక్టర్ బి. రామచంద్రారెడ్డి రికార్డు సృష్టించడం విశేషం.

గుండెపోటు రోగులకు పేస్‌మేకర్ ప్రక్రియద్వారా మొట్టమొదటగా ప్రాణదానం జరిగింది 'సింధూర'లోనే; మొన్న 25 తేది పెరిటోనియల్ డయాలిసిస్ ద్వారా ఒక ప్రాణం కాపాడబడింది అక్కడే. డాక్టర్ రామచంద్రారెడ్డి ఆరవై గంటలు శ్రమించి - అది శ్రమకాదు, లోక తపస్సే- ఒక ప్రాణికి పునః ప్రాణభిక్ష పెట్టాడట.

మద్రాసువంటి మహానగరాలలో ఇవి చిన్నవి కావచ్చు; నెల్లూరువంటి మామూలు పట్టణాల్లో గొప్పనే; డాక్టర్ రామచంద్రారెడ్డి తన్ను కంటె ప్రాణానికి విలువ ఇస్తారు; అతని విజయ రహస్యం అందులోనే వుంది.

ఉత్తమ సి. ఐ.

నెల్లూరుటౌన్ సి. ఐ. శ్రీ మురళి ధైర్యసాహసాలు అసాధారణమని చెప్పితీరాలి. కాని నేరనిరోధంలో, క్రైంలో మెలగడంలో ఆయన వైఖరి వరమ జాగుప్సాకరంగా, మధ్యయుగపు మొరటు తనంగా, బ్రిటిష్‌కాలంనాటి పోలిస్ జులుం అవశేషంగా... ఒక్కమాటలో చెప్పాలంటే అవమానకరంగా వుంటున్న దని చెప్పడానికి విచారిస్తున్నాము.

కొట్టడం, దుర్భాషలాడడమేనా పోలిస్ అధికారులు చేయవలసినవని? సభ్యత, సంస్కారం, మానవత నాగరికత అలవరచుకుంటే పనిచేయలేరా, ఫలితాలు పొందలేరా?

కూరగాయలమార్కెట్ కాకానిపేట నేడు; అక్కడలో హాహాకారాలు, విరసనలు ఆకాశాన్ని అంటుతున్నాయి. మురళిగారు తన సమర్థతను, చురుకుదనాన్ని, కరకుదనాన్ని, ధైర్యసాహసాలను ప్రజలకాలబడికి విరసనలకు అస్కారం లేకుండా సార్థకంగా సద్వినియోగ పరచగలిగితే సంతోషిస్తాము.

ఈ విమర్శ, వ్యాఖ్య ప్రజాభిప్రాయ ప్రతిబింబమని మురళిగారు గమనించ గలరని ఆశిస్తాము.

ఎ. డి. బి. లకు కాసిల్దార్లు

జిల్లాలోని కొమ్మిది వ్యవసాయాభివృద్ధి బ్యాంకులకు అయా కాసిల్దార్లు ఛైర్మన్లుగా, సహకార సంఘాల సబ్ రిజిస్ట్రార్లు వర్సు-ఇన్‌చార్జీలుగా నియమించబడ్డారు. అంటే ఇంతవరకు అవధి కాని బోర్డుల నిర్వహిస్తుండిన బాధ్యత అను ఈ ఇద్దరు అధికార్లు నిర్వర్తిస్తారన్నమాట.

వరిపాలనాస్వామ్య పునరుద్ధరణ అంటే రామారావుగారి అధికారం చెక్కుచెదర కుండడమనే భాష్యం చెప్పుకోవాలి!

జాయింట్ కలెక్టరు

జాయింట్ కలెక్టరు శ్రీ వై. ఆర్. కృష్ణారావు కడపకు బదిలీ అయ్యారు. వారి స్థానంలో విజయవాడ సబ్ కలెక్టరు శ్రీ పి. దయాచారి నియమించబడ్డారు. ఇంకా రావుగారు పోలేదు; అదారిగారు రాలేదు.

ఎందువల్లనో ఐ. ఎ. ఎస్. యువకులు కొంచం మిడిసిపాటుగా వుంటున్నారంది!

హైదరాబాదుకు కొత్త ఎక్స్‌ప్రెస్

హైదరాబాదు రాకపోకలకు నెల్లూరీయులకు వారానికి మూడు రోజులు మరో ఎక్స్‌ప్రెస్ సౌకర్యం మే 1 తేదీ నుంచి లభించింది.

సూపర్ ఎక్స్‌ప్రెస్ ఒకటి బుధ, శుక్ర, ఆది వారాలలో మద్రాసు నుండి హైదరాబాదుకు ప్రయాణిస్తుంది; అది నెల్లూరు స్టేషనుకు రాత్రి 10-28 కి వస్తుంది. హైదరాబాదుకు మరురోజు ఉదయం 10-30 కి చేరుతుంది.

హైదరాబాదునుండి మంగళ, గురు, శనివారాలలో మద్రాసుకు బయలుదేరుతుంది, అది నెల్లూరుకు తెల్లవ 6-48 కి వస్తుంది. హైదరాబాదులో సా. 6-45 బయలుదేరి మరురోజు ఉదయం 9-30 మద్రాసు చేరుతుంది.

నెల్లూరునుంచి హైదరాబాదు ప్రయాణానికి పన్నెండుగంటలు తీసుకునే ఈ రైలుకు సూపర్ ఎక్స్‌ప్రెస్ అనిఎందుకు పేరుపెట్టారోమరి!

ఈ ఎక్స్‌ప్రెస్ సికింద్రాబాదు ఖాజీపేట, ఖమ్మం, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరులలోమాత్రం ఆగుతుందట

'నాసా' క్రింద జయపాల్ నిర్బంధం

కావలి పాలకుర్తి కోటయ్య హత్యలో మొదటి ముద్దాయిగా రిమాండులోవున్న కర్రెడ్డుల జయపాల్‌ను జాతీయ భద్రతా చట్టం (నాసా) క్రింద నిర్బంధించవలసిందిగా కలెక్టరు కుమారి సుజాతారావు గారు 2 తేది వుత్తరువు చేయగా, పోలిస్ అతనిని 3 తేది విశాఖపట్టణం సెంట్రల్ జైలుకు పంపింది.

ఇంతమంచి పనిచేసిన కలెక్టరు గారిని ఎంతగా అభినందించినా చాలదు!

కొత్త డాక్టర్లు

డాక్టర్ టి. మురళీకృష్ణ ఎం. ఎస్. (జనరల్ సర్జరీ) 'శర్వాణీ క్లినిక్' పేరుతో 2 తేది మద్రాసు బస్‌స్టాండు ఎదురుగా వాహబ్‌పేటలోని మాథ్యూస్ కొట్లలో క్లినిక్ ప్రారంభించారు. మురళీకృష్ణ మృదు స్వభావి; మంచివాడు. పెక్కుమంది మిత్రులు, శ్రేయోభిలాషులు హాజరై 'శర్వాణి'కి విజయాకాంక్షలు తెలియజేశారు.

o o o

డాక్టర్ ఆర్. వి. సుబ్రహ్మణ్యం ఎం. బి., డి. ఒ. "వాణి ఐ క్లినిక్" పేరుతో గత 25 తేది జమీన్‌రైతు ఆఫీసు ఎదురుగా నేత్ర వైద్యశాలను ప్రారంభించారు. సుబ్రహ్మణ్యం సౌమ్యుడు, నెమ్మదిమనిషి.

పై ఇరువురు డాక్టర్లకు మా అభినందనలు.

ఎముకలడాక్టరు లేడు!

నెల్లూరు పెద్దాస్పత్రిలో డాక్టరు కృష్ణ బదిలీతర్వాత, అంటే గత ఐదు నెలలుగా, ఎముకలడాక్టరు లేరు. రోగులు అల్లాడిపోతున్నారు.

వైద్య ఆరోగ్యశాఖ నిద్రపోతున్నదా?

డి. డి. ఒ. కు చుక్కెదురు

వెంకటగిరి పంచాయతీ సమితి మేనేజరు శ్రీ వి. మల్లికార్జునరావు రిటైర్‌మెంటుకు సంబంధించి హైకోర్టు వుత్తరువును ధిక్కరించి మందలింపుతోబాటు రూ 50 లు జరిమానాకూడా విధించబడిన జిల్లా డెవలెప్‌మెంటు ఆఫీసరు శ్రీ పి. శ్రీహరికి సుప్రీంకోర్టులోకూడా చుక్కెదురైంది; ఆయన అప్పీలును కోర్టు అడ్మిట్ చేసుకోలేదట. అంటే హైకోర్టు జరిమానాను సుప్రీంకోర్టు ధృవీకరించినట్లేలెక్క.

ఎండ

ఈవారం ఎండ వివరం ఇదీ. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు మే 1 తేది ఎండే ఎక్కువ. ఆ రోజు నెల్లూరుకం... అరవారుణమయమేగదా!

			(ఫారెన్‌హీట్)
ఏప్రెల్	27	తేది	107 . 6
	28	,,	105 . 8
	29	,,	106 . 7
	30	,,	108 . 5
మే	1	,,	111 . 2
	2	,,	108 . 5
	3	,,	108 . 5

నెల్లూరు బజారు

మొలగొలుకులు	పుట్టి	1240.00
ఐ. ఆర్. 20	,,	1240-00
2508		1200-00

నీటిమట్టం

3వ తేది—

కనిగిరి రిజర్వాయరు	13,70	అ
సర్వేపల్లి	,,	3 28 అ
నెల్లూరు చెరువు		12-10 అ

— —

నిమ్మతోట అమ్మబడును

నెల్లూరుజిల్లా, కలువాయికి దగ్గర బాలాజీపేటలో 2 సంవత్సరాల వయసున్న 3 ఎకరాల నిమ్మతోట, 3 ఎకరాల ఖాళీభూమి. అందులోని ఎప్పుడూ నీరు సమృద్ధిగా గల బావి అమ్మబడును.

ఎరువు.. ...లింకు రోడులేని గ్రామం

వివరాలకు :

జి. శ్రీరాములు నాయుడు

చేజర్ల P O & S O, నెల్లూరు జిల్లా

An Invitation to

Professionals, Business men. Bank, L. I. C. and other Departmental Employees.

See a New Dawn of 3-in ONE Urban Housing Project in Nellore Town Limits.

1. Two Bed Room self-contained row houses 60 Nos.
2, Two Bed Room self-contained Apartments 29 in 3 Storied Building.
3. Two Bed Room self-contained Cottage Houses 40 Nos.

All THREE in one & the same area of 8,1/2 acres lay out land in Nawobpet, Nellore-2 (Near Mypaud Gate)

BENIFICIAL FFATURES

1. Best suited to all Investors according to their pockets.
2. Finance assured on easy terms.
3. Architecturally designed qualitative stuctural construction.
4. Round the year drinking water provision.
5, Pollution free and fresh breeze around the year.
6. Round the clock safety and security provided at minimum cost CARE FREE LIVING assured.
7. Ecological environment.
8. Served by mofussil and Town buses for every 15 minites from dawn to dusk.
2. 2 Km. only from Railway Station and Atmakur Bus Stahd.
10. UNIQUE WIDER PRIVATE LANES.

Watch out for further particulars in next advertise-ment in may 1985 or contact.

CHANDRA SEKHARA REAL ESTATES
W. 5, Door No. 370, Srirangarajapuram,
Nellore-524 003.
Phones; 3196 – 3531 – 4603

Architect: G. Vivekananda Swamy, G. D. Arch.

ఫోను : 6330

శ్రీ చదలవాడ కాలేజి అవ్ ఇంజనీరింగ్

23/814 అశోకనగర్, పెద్దమిట్ట (DRDA ఆఫీసుదగ్గర) నెల్లూరు-3

A. M. I. E.

ప్రారంభం 17-7-85

పాలిటెక్నిక్ ఎంట్రెన్సు 6-5-85

IET 14-44

(రాశి)

పాండేషను నిత్తనమువేసి పండించిః టుంగ్రోవైరస్‌ను తట్టుకొని అధిక దిగుబడినిచ్చే IET 14-44 (రాశి) విత్తనాలు తూము రు. 75/-మాత్రమే

చిట్టమూరు శేషారెడ్డి

నిడవలూరు ఫోను : 36

లేడీడాక్టరు కావలెను

గూడూరు మమతా నర్సింగ్‌హోమ్‌లో పనిచేయుటకు లేడీడాక్టరు కావలెను. అనుభవంగలవారు డా॥ వై. వి. ప్రభాకరరెడ్డి ఎం. బి. బి. ఎస్.

మమతా నర్సింగ్ హోమ్

రాజవీధి, గూడూరు 524101

చిరునామాకు సంప్రదించగలరు.

ఫోను : 550

ముచ్చటైన డిజైన్లతో .... మీరు మెచ్చే రంగులలో ....

స్క్రీన్ ప్రింటింగ్ & ఫాయిల్ ప్రింటింగ్

కొరకు సంప్రదించండి!

స్టిక్కర్స్ మా ప్రత్యేకత

స్టాండర్డ్ స్క్రీన్స్

టౌన్‌హాలు ఎదుట (మిద్దెపైన) ట్రంకురోడ్డు - నెల్లూరు



నెల్లూరు న్యాయవాద సంఘ వార్షికోత్సవ సభలో ప్రసంగిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి శ్రీమతి అమరేశ్వరి, ప్రక్కన సభాధ్యక్షులు, జిల్లా జడ్జి శ్రీ శ్రీ సాంబశివమూర్తి

న్యాయవాద వృత్తిలోకి స్త్రీలూ ఎక్కువగా రావాలి!

న్యాయవాద వృత్తిలోకి స్త్రీలు ఎక్కువగా వచ్చినట్లయితే ఎంతో సహాయకారిగా ఉంటుంది. అందుకు తానే నిదర్శనమంటూ హైకోర్టు న్యాయమూర్తి శ్రీమతి కె. అమరేశ్వరి, 27 తేది నెల్లూరు న్యాయవాద సంఘ వార్షిక సమావేశంలో ముఖ్య అతిధిగా ప్రసంగిస్తూ ఉద్బోధించారు. సభకు జిల్లాజడ్జి శ్రీ బి. శివసాంబమూర్తి అధ్యక్షత వహించారు.

"న్యాయవ్యవస్థ సక్రమంగా పని చేయాలంటే న్యాయమూర్తులు న్యాయవాదుల మధ్య సామరస్య సహకార సదవగాహన అవసరం. న్యాయవాదులు న్యాయశాస్త్రాన్ని ఒక్కదాన్నే అధ్యయనం చేస్తే చాలదు; రాజకీయ, ఆర్థిక, సాంఘిక, మనస్తత్వ శాస్త్రాలను కూడా అధ్యయనం చెయ్యాలి. న్యాయస్థానాలలో కేసుల పరిష్కారంలో విలంబనం జరుగుతున్నదంటే దానికి కారణం తగినన్ని న్యాయస్థానాల ఏర్పాటు చేయలేకపోవడమే. న్యాయవాదవృత్తిలో ధనార్జనేగాక, సంఘసేవకు కూడా స్థానముండాలి" అని శ్రీమతి అమరేశ్వరి తన ప్రసంగంలో చెప్పారు.

న్యాయవాద వృత్తిలో అర్థశతాబ్దం పూర్తిచేసిన శ్రీ కె. యల్. నారాయణరావు, శ్రీ టి.సి. నారాయణరావు సన్మానించబడ్డారు. వారిని గూర్చి శ్రీ ఎం. సుందరాచారి, ఎం. చలపతిరావు గారలు ప్రసంగించారు.

కీర్తిశేషులైన న్యాయవాదులు అష్టకాల పట్టాభిరామయ్య, అల్లాడి సుబ్రహ్మణ్యం, మహమ్మద్ రజాక్ అలి, సి. దయాశేఖర్, వాదాలి కళ్యాణ సుందరం గారల రూపపటాలు ఆవిష్కరింపబడ్డాయి. దివంగతులైన ఈ ముఖ్యులను గూర్చి శ్రీయుతులు గుర్రం వెంకటసుబ్రహ్మణ్యం, ఎం. సుందరాచారి, శివరామసుందరం, పి. వి. రమణారెడ్డిగారలు ప్రసంగించారు.

సెక్రటరీ శ్రీ పి. శేషాచలం స్వాగత వందనాలు, హోస్ట్ శ్రీ ఎన్. సాంబ రంగారావు సమ్మాన విందుతో బార్ వార్షికోత్సవం తృప్తిగా ముగిసింది.

వార్షికోత్సవాలు

(1వ పేజీ తరువాయి)

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విజ్ఞానార్జన చేసి భవిష్యత్ నాయకత్వాన్ని స్వీకరించుటకు అర్హత సంపాదించుకోవాలని, యుద్ధానంతరం జపాన్ ఇంత అభివృద్ధి చెందిందంటే, ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్‌లో ఆధిక్యత సంపాదించిందంటే, కారణం వారి క్రమశిక్షణ, పరిశ్రమే కారణమన్నారు. ప్రధానోపన్యాసకుడు ఉదయగిరి కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ అదూరి కృష్ణమూర్తి విద్యార్థులు పరీక్షలలో అవినీతికి పాల్పడకుండా సక్రమ మార్గంలో ఉత్తీర్ణులు కావాలని ఉపదేశించారు. కృష్ణమూర్తి గారికి ముఖ్యమంత్రి రామారావుగారి 'మిధ్యావాదం' వంటబట్టినట్లున్నది. విద్యార్థులు ఆ మార్గాన్ని అనుసరించకూడదని సలహా ఇచ్చారాయన. అంటే ఏమిటో మరి!

కాలేజి దాత శ్రీ మైనంపాటి వెంకయ్య బహుమతి ప్రదానం చేశారు. శ్రీ వి. శ్రీరామచంద్రమూర్తి విద్యార్థుల సమస్యలను సభ దృష్టికి తేగా, శ్రీ ఎం. సుబ్బారావు వందనాలు సమర్పించారు.

సెయింట్ పీటర్స్

నెల్లూరు- సెయింట్‌పీటర్స్ హైస్కూలు జూనియర్ కాలేజిగా అభివృద్ధి చెందిన తరువాత జరిగిన మొదటి వార్షికోత్సవ సభలో ముఖ్య అతిధిగా పాల్గొంటూ సూచించారు. స్కూలులోని ప్రశాంత వాతావరణాన్ని, క్రమశిక్షణను శ్రీ శివసాంబమూర్తి ప్రశంసించారు.

సభకు బిషప్ శ్రీ పి. వి. బాలస్వామి అధ్యక్షత వహించారు. శ్రీ వై. పరశయ్య స్వాగతం పలికారు. నెల్లూరు డి. ఎస్. పి. శ్రీ లక్ష్మణమోహన్, కావలి ఉపవిద్యాశాఖాధికారి శ్రీ పి. వీరాంజనేయులు ప్రసంగించారు. హెడ్మాస్టరు శ్రీ వెంకటాద్రి స్కూలు ప్రగతిని నివేదించారు. సభాధ్యక్షులు శ్రీ బాలస్వామి విద్యార్థులు ఆధ్యాత్మిక చింతనను అలవరచుకోవాలని ప్రబోధించారు. శ్రీ జె. డి. సుదర్శనరావు వందనాలతో సభ ముగిసింది.

ఊటుకూరు స్కూలు

రాపూరు తాలూకా ఊటుకూరు హైస్కూలు వార్షికోత్సవం బి. డి. ఓ. శ్రీ ఎం. జె. రాజరత్నం అధ్యక్షతన జరిగింది. హెడ్మాస్టరు శ్రీ ఎ. వేణుగోపాలరావు నివేదిక చదివారు. సైదాపురం సిండికేట్ బ్యాంకు మేనేజరు శ్రీ ఓ. బాలచంద్రారెడ్డి ప్రసంగించారు.

ఈ సంవత్సరం ఈ స్కూలు 7 వ తరగతి ... అయ్యారట. గుడ్!

మంత్రిగారు పాల్గొన్న తుమ్మలపెంట!

సమయంకోసం ప్రజలు, అవకాశం కోసం మంత్రులు కాచుకొని వుంటారు. కావలి తెలుగుదేశం ఎలక్షన్ సన్నాహానికి వచ్చిన విద్యామంత్రి శ్రీ ఎం. ముద్దుకృష్ణమనాయుడు తుమ్మలపెంట బాలికల ఆశ్రమస్కూలు వార్షికోత్సవంలో పాల్గొన్నారంటే అంతేగదా!

సభకు మాజీ శాసనసభ్యుడు శ్రీ పి. వెంగళరావు అధ్యక్షత వహించారు. మంత్రిగారు 75 వేల భవనానికి ప్రవేశోత్సవం జరిపారు. మంత్రిగారి అనుచరుడేమో సత్యవీడు ఎం. ఎల్. ఏ. శ్రీ ఎం. సి. రాజా ప్రసంగించారు. డి. ఇ. ఓ. శ్రీ మస్తాన్‌రెడ్డి, శ్రీ జి. కొండపనాయుడు సభలో పాల్గొనగా, ప్రిన్సిపాల్ శ్రీమతి టి. నాగభూషణమ్మ ధన్యవాదాలు చెప్పారు.

— —

జిల్లా వార్తలు

(5వ పేజీ తరువాయి)

చెరువులు, ఎండిపోతున్న బావులు. నీరో రామా అంటున్న ప్రజలు మెట్టపంటల నష్టం పగైరా సమస్యలతోబాటు; సోమశిల ఉత్తర కాల్వద్వారా లక్ష ఎకరాలకు సాగుదల వసతి కల్గించాలని; చిలమనపల్లి సముద్రం ఏ కాలువకు నీరు అందేట్లు చర్యలు తీసుకోవాలని సుందరరామరెడ్డిగారు ముఖ్యమంత్రికి ఇచ్చిన నివేదికలో కోరారు.

కోలగట్ల చావు

30 తేది పొలంలోని తన మోటారు వద్ద షాక్ కొట్టి ఏటూరు వెంకటసుబ్బారెడ్డి (25) అక్కడికక్కడే మరణించాడు. కరెంటు వస్తూపోతూ వుండిందట; అసలు లైనుతో సరఫరా వుందో లేదో చూద్దామని గడలు పెడుతుండగా అతడు విద్యుదాఘాతంలో విసిరికొట్టబడ్డాడు. కరెంటుతో చెలగాటం ప్రాణానికి ముప్పని గ్రహించాలి!

కుడితిపాళెం చావు

గత 25 తేది కుడితిపాళెంలో ఎ.పి.జె. 3799 బస్ క్రింద గోళ్ళ రామయ్య కుమార్తె కామేశ్వరమ్మ పడి చనిపోయింది. ఆ అమ్మాయి బస్‌ముందు వుండిందేమో, చూడకుండా డ్రైవరు బస్ కదిలించాడట; ఆ అమ్మాయి ముందుచక్రం క్రిందనే పడి నలిగిపోయింది.

కావలి సంఘం

హెచ్. పి. గ్యాస్ వాడకందార్ల సంఘమంటూ ఒకటి ఏర్పడింది. శ్రీ శివప్రసాద్ దీని నిర్మాత. టవున్‌లోని అన్నివర్గాలకు చెందిన ముఖ్యులు రెండువందలకు పైగా ఇందులో సభ్యులుగా వున్నారు.

గ్యాస్‌కు సంబంధించి వినియోగదార్లు అనేక ఇబ్బందులకు గురియవుతున్నారు. ఏజంటు-వినియోగదార్ల మధ్య సమన్వయాన్ని సాధించి, సమస్యలు లేకుండా చేయడానికి ఏర్పడిన సంఘం ఇది. ప్రతి రంగానికి సంబంధించి ఈ విధంగా వినియోగదార్ల సంఘాలు వుండడం ఎంతైనా అవసరం. లేకుంటే వినియోగదార్లు అన్యాయానికి గురైపోతున్నారు.

సవరణ

26-4-85 జమీన్‌రైతు 3వ పేజి మెంటా సుబ్బానాయుడుశెట్టి బహిరంగ వేలము ప్రకటన 7వ లైనులో 1980 సంవత్సరం బదులు 1983గా చదువుకోనవని.

DUTY DISCIPLINE DILIGENCE

INDIRA PRIYADARSINI

English Medium School

Managed by

Muni Educational Society (Regd.)

KAPU STREET – NELLORE.

LKG, UKG I to V Classes

Admissions open, Expert Coaching given by Competent Teachers

ADMISSIONS COMMENCE

ON MAY 1, 1985

SCHOOL OPENS

ON JUNE 12, 1985

Swarna Venkatrami Reddy

President.

K. Chandrasekhara Reddy (KVR)

Secretary.

WANTED : Experienced Lady Teachers, attractive salary. Apply immediately.

కావలెను

పురుషులు : 1) ఎలక్ట్రికల్, మెకానికల్, ఆటోమొబైల్ సివిలు కోర్సులలో డిప్లొమో మరియు ఐ. టి. ఐ. ప్యాసు అయినవారు ఇన్‌స్ట్రక్టర్లుగా 21

2) పై కోర్సులలో రిటైరైనవారు ప్రిన్సిపాల్స్‌గా 8

3) డిగ్రీ ప్యాసు అయి టైపు తెలిసినవారు గుమాస్తాలుగా 10

4) 8వ తరగతి వరకు చదివినవారు అటెండర్లుగా 6

5) కాన్వెంటు రిక్షా త్రొక్కుటకు 4

నెల్లూరు, ప్రొద్దుటూరు, కర్నూలు, అనంతపూరు మరియు మద్రాసులలో పనిచేయుటకు

స్త్రీలు : 1) బి.ఇడి, సెకండరీ గ్రేడు ట్రైనింగ్ ప్యాసు అయినవారు టీచర్లుగా 15

2) మాంటిసోరీ ట్రైనింగ్ పూర్తి అయినవారు 4

3) ఆంగ్లో ఇండియన్ టీచర్లు 4

4) డిగ్రీ ప్యాసు అయి, టైపు ప్యాసు అయినవారు టైపిస్టులుగా 6

10 రోజులలో అప్లయి చేయవలెను.

అర్హత, అనుభవమునుబట్టి నెలకు వెయ్యి రూ॥ వరకు జీతం ఇవ్వబడును

రొటేరియన్ పొమ్మిన సుబ్రహ్మణ్యం

అధ్యక్షులు

శ్రీ సర్వోదయ విద్యాసంస్థలు

బాలాజీనగరు-నెల్లూరు-524 001


కలర్ మరియు బ్లాక్ & వైట్ టి.వి.లు

సేల్స్ మరియు సర్వీస్

సాలిడైర్

దక్షిణ భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న టి.వి.

- బిల్ట్ ఇన్ డబుల్ షట్టర్స్
- బిల్ట్ ఇన్ స్టెబిలైజరు
- ఏసి ఆర్ పికప్ కనెక్షన్
- అతి తక్కువ ధర



డీలర్లు ఫోన్ : 5428

స్టీరియో సౌండ్స్

ట్రంకురోడ్డు (ఇండియన్ బ్యాంక్ ఎదురుగా)

నెల్లూరు-1.

కావలెను

మాకు ఎక్కువ మొత్తంలో ఎముకలు (BONES) కావలెను
సపయి చేయగలవారు మాతో సంప్రదించండి.

B.V.S. PHARMACEUTICALS
C5 & C6, Industrial Estate, NELLORE-4

థియేటర్ లీజుకు ఇవ్వబడును

కావలి పట్టణంలో రన్నింగ్‌లోవున్న మా జయకృష్ణా థియేటర్ లీజుకు ఫిల్మ్ రెంటల్స్‌కుగాని, ఐయర్లీరెంటల్స్‌కుగాని ఇవ్వ దలచుకొన్నాము. ఉత్సాహవంతులు నేరుగాగాని, ఫోను ద్వారా గాని సంప్రదించండి.

కావలి ప్రొప్రయిటర్,
ఫోన్: నెం. 210 జయకృష్ణా థియేటర్,

ఫోన్స్: 4644, 5907



కొండాయపాలెం పోస్ట్ నెల్లూరు-524 004

Affiliated (Recognised by) to the Central Board of Secondary Education-New Delhi
No CBSE / Affn / 1336 / 30463-467

LKG నుండి 9వ తరగతి వరకు

రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ విద్యార్థులకు ప్రవేశము ప్రారంభింపబడినది

ఫెన్సింగ్ వైరు, ఫెన్సింగ్ రాళ్ళు యేడెకల స్థలంవద్దకూ వాడినవి అమ్మబడును

వివరములకు: జోసెఫినా, M.A.M Ed.
కరెస్పాండెంటు & ప్రిన్సిపాల్.

శివారెడ్డి పద్యాలు

అప్రతిష్ఠ, తలవంపు (కావలి)

తెలగుదేశమునకు తలవంపు, యెవలేవి
అవప్రతిష్ఠ ఎన్నియూకిదొక
పెద్దవచ్చ జయమునిచ్చిన ఎమ్మెల్లె
ఎన్నికల్లో బందిసున్న వావః।

ఋగ్మిమ్మతించినవారు కోట్లాదితర్వ్యాళ్ని.
మంతిమాత్పంతా మంతుర్లొచ్చి
చుట్టుముట్టినారు పట్టినత్తయ్యింది
బైప్కిలమ్మ గుండెబ్రిద్దలైంది।

కలికిపేర జెపికె కక్కద్దుకుంటారు.
ముందుకొచ్చి వర్జించు మొక్కుతావు
అతవరావిరక్తి ఆచుట్టువర్తికల్లో
అనువంటె కాకు అతిశయోక్తి।

కలికి; పీడుగెలుపు భామమ్మ అవినేను
వమ్మరనే పీకు వర్తక జెప్పు
వన్త తమ్మనంటె వక్కవచ్చు టీజాలు
వర్తిస్తుతాః కొక్క ఫలములాండ।

నర్తకి

పోయివపార్టీలు తిరిగిపుద్దకొస్తది లేచి
నాకదే. దొగాని వర్తకంటె,
గుండెర్ని మంచిగా నము గుర్తింపులేదిరా
పెట్టిబిల్లి మూటగట్టబిల్లి।

తినకొచ్చి రాతిదోరాదు కొరాను
తిరివచ్చు వేదివేరి ఃదవ.
తకతకాంస్వేట్సు వాతదిన్నపౌతపటు
తవంవస్తువేది ల్లిదేది?

డియ్యావో

మాట అచ్చితమ్మ మనసేమొ వవనీత
కోమలమ్ము కైకొట్టె తెచ్చె.
పావభీతిమెందు వస్తాను డియ్యావా.
తేరబోళ తవద్దారంగ్రిన।

ఇంతద తజేన్త ఏడేదావాళ్రిసేన్త
చెతికి వి దుజేన్త చెద్దా మంచా
గోకి పారకులకు కొర్తిత్తపాతిషేన్త
తట్టుకవిని కాదు తిట్టుకవి:।

భాగ్యలక్ష్మి

వాకి అంప్పదెచ్చి భాగ్యలక్ష్మికిగట్టు
వరనబెట్టి పైర్తిజావన్తైవట్టు
కవుంపేక జెప్తె కక్కరక్తిజేస్తుంది
లచ్చమక్క మాకు అచ్చుబాట్ల।

చిల్లర

చిల్లరివ్వడంల చీకాకు వర్తిచోట
ఇన్నులోరు పెద్దబాధగుంది
ముఖ్యమంత్రినంద మూక పాయ్మాట్యంలో
వర్తిదితకువు లేదు బర్తుగదెరువే।

వెంగళరావు

(మొదటి పేజీ కొరవ)

ఎక్కువైపోయారని. వారిసందరిని అదుపులో పెట్టి ఒక క్రాటికింతకు తీసుకుని రావలని వుందని పార్టీ వర్గాలవారు అంటున్నారు.

వెంగళరావు పి.సి.సి పదవిని స్వీకరించడం తెలుగుదేశం పార్టీకి పెద్దదెబ్బ అని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్‌లోని అనైక్యత మరియు తగాదాలను అడ్డంపెట్టుకుని తెలుగుదేశం పార్టీ ఈమూడేళ్ళు ఎన్నికల్లో గెలుస్తూ తన ఇష్టానుసారం పరిపాలన సాగిస్తూ వచ్చింది. కాంగ్రెస్‌లోని ముఠాలను అంతంచేసి అందరిని కలుపుకొని రాగలిగితే శ్రీ వెంగళరావు కాంగ్రెస్ పార్టీని తెలుగుదేశానికి పక్కలో బల్లెంలా తయారుచేయగలరని వారు అంటున్నారు. తెలుగుదేశం పార్టీకి ఆయువుపట్టులా వుంటూ ఆపార్టీ ప్రభుత్వాన్ని తమసొంత ప్రభుత్వంగా భావిస్తూ మద్దతు ఇస్తున్న కమ్మకులం ప్రముఖులపై శ్రీ వెంగళరావుకు గట్టి పట్టు వున్నందువల్ల ఇకముందు ఏమికానుందో నని తె. దే. నాయకులు హడలిపోతున్నారు.

శ్రీ వెంగళరావు క్రియాశీల రాజకీయాలకు దూరంగా వుంటున్నందువల్ల ఆయన అనుయాయులైన కమ్మ ప్రముఖులనేకులు తెలుగుదేశంపార్టీలో చేరిపోయారు. మరికొందరు కాంగ్రెస్ పార్టీ నుంచి రాజీనామా చేయకుండా ఆపార్టీ ఎం.ఎల్.ఏ లుగా, ఎం.పీ. లుగా వుంటూ కూడా తెలుగుదేశంపార్టీకి పరోక్షంగా మద్దతునిస్తూవచ్చారు. శ్రీ వెంగళరావుకు పార్టీ నాయకత్వం అప్పజెప్పడంతో వీళ్ళంతా తిరిగి ఆయన చత్రిఛాయలోకి వచ్చి హృదయపూర్వకంగా కాంగ్రెస్ పార్టీకోసం పనిచేయగలరనే భావిస్తున్నారు. ఈ ప్రముఖులలో చాలామంది రామారావు పరిపాలనాతీరుపట్ల, నియంతృత్వ వైఖరిపట్ల విసుగెత్తిపోయివున్నారని తెలిసింది. కాంగ్రెస్‌పార్టీని తిరిగి పునర్జీవింపజేయడంకోసం పార్టీలోని ముఠాలను నిర్మూలించడం, పార్టీలోని వివిధహోదాలలో కొనసాగుతూ పార్టీ ద్రోహానికి పాల్పడి తెలుగుదేశంతో రహస్యసంబంధాలు పెట్టుకున్నవారిని వీరివేయడానికి దృష్టిని కేంద్రీకరించాలని శ్రీ వెంగళరావు భావిస్తున్నట్లు ఆయన సన్నిహితులు తెలిపారు.

కేంద్రమంత్రులు శ్రీ పి.వి. నరసింహారావు, శ్రీ టి. అంజయ్య, మాజీ కేంద్రమంత్రులు శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, కె. విజయభాస్కరరెడ్డి వంటివారి ఒత్తిడి కట్టుకొని వారి అభిమతానికి విరుద్ధంగా ప్రధాని శ్రీ వెంగళరావును పిసిసికి నియమించినట్లు తెలుస్తున్నది. రాష్ట్రంలో పార్టీకి తిరిగి కొత్తజవసత్వాలను పోయడంలో శ్రీ వెంగళరావుకు ప్రధాని పూర్తిస్వేచ్ఛనిస్తారని. అసలు మొదట శ్రీ వెంగళరావు పదవిని చేపట్టడానికి అంగీకరించారని తెలుస్తున్నది.

——

జనవాణి

(3 వ పేజీ కొరవ)

"మాదాసు" గారికి మతిపోయిందా?

ఎన్నికలలో ఓటమిని ఏ పార్టీ అయినా, ఏ నాయకుడైనా వినమ్రతతో స్వీకరించాలి. అదే ప్రజాస్వామిక వాదిలక్షణం.

కాని కావలి ఎన్నిక ఫలితంపై ఎం.ఎల్.ఏ. శ్రీ మాదాసు గంగాధరం వెలిబుచ్చిన విడ్డూరమైన అభిప్రాయాలు చదివినప్పుడు ఆయనకు మతిపోయిందా అనిపిస్తుంది.

అధికారంలో ఎవరున్నది; కావలిలో ఎవరు దుర్వినియోగం చేసింది చిన్నపిల్లలకు కూడా తెలుసు. కాని కాంగ్రెస్ అధికార దుర్వినియోగంచేసి రిగ్గింగుకు పాల్పడిందని గంగాధరంగారు ఆరోపించడం హాస్యాస్పదమేకాదు, రోతపుట్టిస్తున్నది కూడా; బహుశా కాంగ్రెస్‌మీద గంగాధరంగారి అక్కసు అంతా అధికారబలాన్ని ప్రయోగించి కావలి నియోజకవర్గంలో రిగ్గింగుకు తమకు సాధ్యం కాలేదనేదిగా వుండవచ్చు. కావలి, ఉప ఎన్నికలో తెలుగుదేశం విజయానికి బాధ్యత వహించిన గంగాధరం ఆంతర్యం అర్థం చేసుకోవచ్చు!

నెల్లూరు —"వి. కె."

——

పంచాంగం

చంద్రగ్రహణం

4-5-1985 తేది వైశాఖ శుద్ధ పూర్ణిమ శనివారము రాత్రి గం 11.47 నిముషములకు చంద్రగ్రహణము పట్టి రాత్రి 3-[illegible] గంటలకు విడుచును.

ముహూర్తములు


మే 22, 24, 29, 30 తేదులలో వివాహములు మరియు మే 29, [illegible] తేదులలో గృహవాస్తు శుభకార్యములు ఆచరించవచ్చును.

మే తిథులు

4	శని	పూర్ణిమ	రా. 1-56 గం.
5	ఆది	బహుళ పాడ్యమి	రా. 11-26
6	సోమ	విదియ	రా. 9-13
7	మంగళ	తదియ	రా. 7-15
8	బుధ	చవితి	సా. 5-36
9	గురు	పంచమి	సా. 4-12
10	శుక్ర	షష్ఠి	ప. 3.30

—నిమ్మగడ్డ వేంకటేశ్వరరావు

——



DYANORA TV

డయనోర

రిమోట్ కంట్రోల్ సదుపాయంతో రంగుల టి.వి

అన్ని మోడల్స్‌లో

పోర్టబుల్, బ్లాక్ & వైట్ టి.విలు

స్టాకు సిద్ధంగావుంది. ఈరోజేవచ్చి తీసుకోండి.

ఆథరైజ్‌డ్ డీలర్స్

రామకృష్ణ ఎలక్ట్రానిక్స్

ట్రంకురోడ్డు :: నెల్లూరు.
ఫోన్: 3919

జమీన్ రైతు చందా
సంవత్సరం చందా 40-0[illegible]

ఇది బాపూ చిత్రమా ?

ఇది 'బాపు' చిత్రమా, అనుకొని చూస్తే బాపు అనుకుంటే అనిపించేది యిదివరకు. ఎందుచేతనంటె బాపు చిత్రాల్లో మంచి కథ, కథనము వుండేవి. కథ, కొత్త దనము కనిపించేవి. చన్ని వేశాల్లో సహజత్వము, పాటల్లో సున్నితత్వము సొంపులు దిద్దుకునేవి. మాటల్లో చెప్ప లేని మధురభావాలు దృశ్యంలో కావ్యంలా గోచరించేవి.

కాని ఇటీవల బాపు దర్శకత్వంలో ని చిత్రాలు చూడబుద్ధికావటంలేదు. కారణం పై చెప్పబడ్డ అంశాలు లోపించడమే. తన చిత్రాలు డెప్పతింటున్నాయని కంటె జనముకున్నట్లులేదు, తన లోపాలు సరిదిద్దుకొని పూర్వపుస్థాయి పెంచుకొని వుండాలన్న ప్రయత్నము, పట్టుదల ఆతనిలో వున్నట్టులేదు. ఇది ఇలాగే వుంటె 'జాకీ' లాంటి చిత్రానికి దర్శకుడుగా తయారుకాడు. పొట్టకూటికోసం ఎలాంటి చిత్రమైనా సరే దర్శకత్వం వహించే అవకాశం చిక్కితేచాలునని నగటు తెలుగుసినిమా దర్శకుల కోవలో బాపు చేరిపోయాడనిపిస్తుంది.

'జాకీ' చిత్రంలో ఎంతమాత్రము కథలో బలములేదు; కథనము కూడా అంతంతమాత్రంగానే వుంది.

జానకిరామయ్య (శోభన్‌బాబు) ఒక కోటీశ్వరుని (గుమ్మడి) ఏకైక ముద్దుబిడ్డ ముద్దుగా అతన్ని జాకీ అంటారు. ఇత నికి గుర్రపుస్వారి అంటె ఇష్టం, అన్యా యాన్ని ఎదిరించడం దుర్మార్గులతో పోరాడటం అతని దినచర్య. ఇతని మేనత్తకూతురు రాణి (శ్యామలగౌరి) తో వివాహం నిశ్చయిస్తాడు తండ్రి, అందుకు ఆమె యిష్టపడకపోగా జాకీని కూలనాడుతుంది. తండ్రి సంపాదించిన డబ్బుతో చేతికొచ్చినట్టు ఖర్చు పెట్టడం కాదు. కష్టపడి ఒక్కరూపాయ సంపా దించు తెలుస్తుంది ఈ ఆస్తి వదలి బైట కొస్తే సినెత్తిన రూపాయ పెట్టినా పావలా విలువచెయ్యని నిన్ను నేను వివాహ మాడటమేమిటి అని రాణి ఒక్క వినురు విసరటంతో జాకీ కళ్ళు తెరుస్తాడు.

జాకీ

సమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

తానూ కష్టపడి సంపాదించి, డబ్బును చూచిగాక తననుతానుగా ప్రేమించే అమ్మాయిని వివాహం చేసుకోవాలన్న నిర్ణయంతో ఇల్లు వదిలి వెళ్తాడు. ఒక రిటైర్డు మిలిటరి ఆఫీసరు (రావుగోపాల రావు) వద్ద పాలేరుగా చేరుతాడు. ఆఫీ సరు కూతురు సీత (సుమలత) జాకీని ప్రేమిస్తుంది.

ఆ వూరి జమీందారు కూతురు జానకి (సుహాసిని) జాకీలాగా గుర్రపుస్వారి చేస్తూ నియంతలా ప్రవర్తిస్తూ వుంటుంది జాకీ ఒక సన్నివేశంలో జానకిని ఎది రిస్తాడు, జానకి జాకీపై పగ సాధించా లనుకుంటుంది, జాకీ జానకి అహాన్ని అణచి కనువిప్పు కలిగిస్తాడు జానకి తన పట్టుదల వదలుకొని జాకీని వివాహ మాడుతుంది.

కథలో ఎక్కడా సహజత్వం కన పించదు, ఇక సన్నివేశాలా అంతే, చిత్రం ఫైటింగులతో ప్రారంభమై, చాలా భాగం ఫైటింగులతోనే నిండి పోయింది.

జాకీ పాత్ర చిత్రంలో చాలాభాగం ఆక్రమించు కుంటుంది. ఈ పాత్ర చాలా లోపభూయిష్టంగా చూపబడింది. మొదట్లో జాకీ అన్యాయాన్ని అతికష్ట డంతో పోరాడి అందర్ని చిత్తుచేస్తాడు, కాని ఏనుగునుచూచి భయపడటం, దాని తొండాన్ని చూచి ఏదో కాలని అమాయ కత్వం వెల్లడించటం, అదే విధంగా తన గదిలో తన పడకమీదికి పాము వచ్చినప్పుడు పిరికివాడులా కంపించి పోవటం యిలాంటి సంఘటనలు అపాత్ర ఔచిత్యాన్ని దెబ్బతీసేవిగా వున్నాయి.

జానకి పాత్రగూడా విడ్డూరంగా కన పిస్తుంది. రోజూ గుర్రంస్వారీ చెయ్యటం బాగానె వుందనుకోండి. తాను ఎంత శ్రీమంతురాలైనా తన గుర్రాన్ని అధిగ మించి పరుగుతీసే కార్లనంతా బలవం తంగా ఆపటం, ఆ డ్రైవర్లను గుంజి గొరిగించి రోజుకు వందసార్లు సలాం చెయ్యించుకోవటం, తన కాళ్ళకు మొక్కని ఏనుగును కొట్టి బలవంతంగా తన బంగళాకు తీసుకుపోవటం పగలు జరిగిన తర్వాత సినిమాహాలుకుపోయి మరలా మొదటినుంచి ఆట వెయ్య మనటం, అలా వెయ్యనిరాకరించినందుకు ఆ సినిమా హాలు బలవంతంగా కొనె య్యటం యిలాంటి అహంకారపు చేష్టలు కాస్త వికారంగా కనుపిస్తాయి.

జాకీగా శోభన్‌బాబు చలాకీగా నటిం చాడు. సీతగా సుమలత పాత్రోచితంగా నటించింది. జానకి పాత్ర సుహాసినికి సరిపోలేదు, ప్యాంటు వేసినప్పుడు వెగ టుగా కనపించింది మిగతా పాత్రలు చెప్పుకోతగ్గవికావు.

—కొరవ 11వ పేజీలో

"కళాబంధు సుబ్బరామరెడ్డి"



కేంద్ర సినీ సెన్సార్ బోర్డు సభ్యుడు టిక్కవరపు సుబ్బరామరెడ్డి సినీరంగానికి బంధువే. సెన్సార్‌బోర్డు సభ్యుడు కాకపూర్వం నుంచికూడా సుబ్బరామ రెడ్డి చిత్రకళారంగానికి ఆత్మబంధువే. అందుకనే మొన్న మద్రాసు "కళాసాగర్" ఆంధ్రప్రదేశ్ గవర్నర్ డాక్టర్ శంకరదయాళ్‌శర్మ చేతులమీదుగా "కళాబంధు" బిరుదాన్ని బహూకరించి సరైన వ్యక్తిని సముచితంగా సన్మానించింది. ఆచిత్రమే ఇది.

నాటకంగా 'త్యాగయ్య'

సంగీత కచ్చేరీలలోనో, హరికథల లోనో తప్ప 'త్యాగయ్య'ను స్మరించటం, రూపం దర్శించుకోవడం మనకు అల వాటులేదు. ఎప్పుడో 1940 ప్రాంతాలలో యుద్ధనిధి వసూలుకుగాను అప్పటి కలె క్టర్ అర్.గెంటి గూడూరులో త్యాగయ్య నాటకం ప్రదర్శింపజేశారు. ఆ తర్వాత సందితారాధ్యుల సాంబమూర్తిగారు ఒక సారి త్యాగయ్య నాటకం ప్రదర్శించారు.

త్యాగయ్య పాత్ర ధరించడానికి సం గీత పాండిత్యం, నటనానుభవం పుష్క లంగా కావలసిరావడంతో సాధారణ నటు లెవ్వరూ అందుకు సాహసించలేదు. అయితే మొన్న 6 తేది నెల్లూరులో పూర్తిస్థాయి నాటకరూపంలో త్యాగయ్య కథను ప్రదర్శించారు.

రిటైర్డ్ ఉద్యోగి శ్రీ మైనపాటి వెంకటరామకృష్ణరావు ఇందులో త్యాగయ్యగా నటించారు. అయితే ఆయ నకు సంగీత పరిజ్ఞానంలేదు. నాటకరం

లఘుసమీక్ష

గంలో పెద్ద సాహసం ఇది. అయితే ఆయన పట్టుదలలో దర్శకుని ప్రతిభకూడా, నాటకంమాత్రం బాగానే రక్తి కట్టింది.

విగ్రహాలు కోల్పోయి, విలపించ లేని దుఃఖోద్వేగభావంలో ముఖారి రాగంలో 'హరి నేనెందు వెదకుదురా' కీర్తనపాడే సన్నివేశం ప్రేక్షకులను

—కొరవ 11వ పేజీలో



బలహీనవర్గాల సముద్ధరణ

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుగారి చైతన్యవంత మైన నాయకత్వంలో గత రెండు సంవత్సరాలుగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం సమాజంలోని అట్టడుగు వర్గాల జీవన స్థితిగతులు మెరుగుపరిచేందుకు అనేక ప్రగతిపథకాలను అమలు చేస్తున్నది.

విస్తృతస్థాయిలో అమలులోవున్న కొన్ని అభ్యుదయకార్యక్రమాలు :

- రూ. 132.70 కోట్ల మూలధనంతో షెడ్యూలు కులాల ప్రత్యేక సహాయ ప్రణాళిక
- 2 లక్షల మందికి వసతి కల్పిస్తూ దాదాపు 2 000 సాంఘిక సంక్షేమ వసతి గృహాల ఏర్పాటు
- దాదాపు 5 లక్షల ఇళ్ళస్థలాల పట్టాల పంపిణీ
- బలహీనవర్గాల కుటుంబాలకు సుమారు 2 లక్షల పక్కా ఇళ్ళ నిర్మాణం 1985 జూన్ నెలాఖరులోగా 1,13 లక్షల ఇళ్ళు నిర్మించేందుకు కృషి
- సమీకృత గ్రామీణాభివృద్ధి కార్యక్రమం క్రింద ప్రయోజనం పొందేవారిలో 50 శాతం మంది షెడ్యూలు కులాల అభ్యర్థులే.
- ఒక్కొక్క జిల్లాలో రెండేసి చొప్పున 46 సాంఘిక సంక్షేమ నివాసిక పాఠశాలల ఏర్పాటు
- వెనుకబడిన తరగతుల విద్యార్థులకు 859 హాస్టళ్ళ స్థాపన
- 5 లక్షలమంది వృద్ధ వ్యవసాయ కూలీలకు నెలకు రూ. 30 వంతున పింఛన్ల మంజూరీ
- 2 లక్షలమంది షెడ్యూలు కులాల కుటుంబాలకు వర్తించే విధంగా షెడ్యూలు కులాల ఆర్థిక సంస్థచే 1985-86 కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన.

డి.ఐ.పి.ఆర్. ఆంధ్రప్రదేశ్ No: Pdl. 4/Advt. II/C 4/85

SIDDARDHA B. Ed, COLLEGE, KAVALI

College Development Committee

B. Ed. ENTRANCE COACHING

Sri Venkateswara University June 1985 లో నిర్వహించు B. Ed. Entrance పరీక్షలకు హాజరగు విద్యార్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులచే ఉత్తమ శిక్షణ ఇవ్వబడును.

I Batch క్లాసులు 1-5-85 నుండి ప్రారంభము.

Timings: 3-00 p.m to 6-00 p. m.

N. B. : Seats పరిమితము వెంటనే Register చేసుకోండి. Post ద్వారా Application పొందుగోరువారు Rs. 5/- M.O. చేయండి.

N. KRISHNA MOORTHY, D.A.E

Secretary.

డాక్టర్ సి. రాధాకృష్ణ

ORTHO DENTIST BANGALORE

ప్రతి నెల నెల్లూరుకు వస్తున్నారు

పలువరుస హెచ్చుతగ్గులను సరిచేసే నిపుణులైన దంతవైద్యులు బెంగు ళూరుకు చెందిన డా॥ సి. రాధాకృష్ణ నెల్లూరులో రోగులను చూసెదరు.

మే నెల 11 12, తేదులలో వస్తారు.

వీరి సలహాను పొందగోరువారు ఈ క్రిందిచోట కలుసుకోవచ్చును.

డా॥ జి. కొండారెడ్డి

దంతవైద్యులు (డాక్టర్ రామచంద్రారెడ్డి అనువర్తి ఎదురుగా)

నెల్లూరు - ఫోన్ : 5275

N. B. K R. Campus School

(ENGLISH MEDIUM)

VIDYANAGAR –524 413, Nellore Dt. (A. P.)

Applications are invitad for the posts of

(a) HEADMASTER/HEADMISTRESS

(b) TEACHERS

QUALIFICATIONS & EXPERIENCE: Trained graduates in Humanities/Sciences preferably with experiance in play-way mathod of teachting-learning process. New graduates having teacher training cartificates may also be considered. Condidates with fluency in Englsh will be preferred, Retied teachers may also apply.

Salary :– Commensurate with qualifications and experience.

Applications on plain paper giving full datails along with the copies of testimonials and certificates should reach the Correspondent of the school on or before 22nd May. 1985.

26th April, 1985. –CORRESPONDENT

చెలుకు ఉత్పత్తిదారుల సమావేశము

ఆహ్వానము

నెల్లూరుజిల్లాలో చెలుకు ఉత్పత్తిచేయు రైతులందరూ రాజకీయ పార్టీలకు అతీతంగా ఒక ఆసోసియేషన్‌గా ఏర్పడి చెలుకువండించు రైతుల ఎదుర్కొనుచున్న సమస్యలను చర్చించి ఆ సమస్యల పరిష్కారమార్గాలు వెతకు టకుగాను 5-6-85 బేస్తవారము సాయంత్రం 3 గంటలకు నెల్లూరు టౌన్ హాలునందు (L P Hall) సమావేశము జరుపుచున్నాము. కావున నెల్లూరు జిల్లాలో చెలుకు వండించు రైతులందరూ ఈ కార్యక్రమాన్ని తమ స్వంత కార్యంగా భావించి సమావేశమునకు హాజరై మన సమస్యలు వాటి పరిష్కార మార్గములు చర్చించి సమావేశమును జయప్రదం చేయవలసినదిగా కోరుతున్నాము.

ఆహ్వానసంఘం

బహిరంగ వేలము నోటీసు

మెంటా సుబ్బరాయుడుశెట్టి

(P. B. L. No. 79/69–70)

12/1535, గిద్దంగిపేట, చిన్నబజారు, నెల్లూరు-1

వారి వద్ద 1979 జనవరి, సెప్టెంబర్, నవంబర్, 1980 అక్టోబర్; 1981 జూన్, జూలై, ఆగస్టు, నవంబర్, డిసెంబర్; 1982 జనవరి, ఏప్రిల్, జూలై, ఆగస్టు, అక్టోబర్ నవంబర్: 1983 జనవరి, మార్చి, జూలై, ఆగస్టు మరియు 1984 ఫిబ్రవరినెల్లో కుదువపెంది, విడిపించుకొనని, కాంపరిమితి దాటిన, అక్షర క్యాటలాగుకో వివరించిన, కుదువ వగయి 29–5–1985 తేది ఉదయం 10గంటలమండి మధ్యాహ్నం 1 గంటవరకు పై అడ్రసునందు వాచీ బహిరంగవేలముద్వారా విక్రయించబడును.

బి. వెంకటేశ్వర్లు

జిల్లా వేలముదారు, (కుదువ వస్తువులు) బిన్నవాత–524 331

మానిర్మల 10పైసల డీలక్స్

వక్కపొడి రుచి చూడతగినది

నిర్మల్ టేస్ట్ పౌడర్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ

త్రుంకురోడ్డు – నెల్లూరు

పినాకినీతీరం (2వ పేజీ కొరవ)

ర్థికి ప్రచారం చేసిన శ్రీ అంకయ్యగౌడ్ శ్రీ నయీముద్దీన్ల నేపథ్యం ప్రధానమై పోయినదంటారు: ఇటీవల కాంగ్రెస్‌కు సంబంధించి ఒకటి రెండు సమావేశాలు జరిగినా వాయుదుగారురాలేదు; అసలు జనార్దనరెడ్డిగారికి కనపడినట్లు లేదు. ఉన్న వంగతులిని. వీటిబట్టివచ్చేపాటికి వాపు పూహించుకోవలసిందే కాని, ఖచ్చితంగా చెప్పగలిగిన స్థితిలో ఎవరూలేరు.

తన వైఖరివిూద్ని వాయుదుగారే స్పష్టం చేయడం బాగుంటుంది. అంతే కాదు, అయన కాంగ్రెస్‌ను వదలిపెట్టడం వ్యక్తిగతంగా వారికిలాభ: ఎంఎల్‌ఏ పదవులు, రాజకీయ లాభంగాదు ప్రసూతి వైరాగ్యం వంటివి, మినిస్టీరియల్ వెంకటకృష్ణనాయుడు వంటి వ్యక్తి తొందరపడడం తగదు.

ఆదివారం ఒకకోపం!

నాలోటివాడికి ఆదివారం ఒకకావం. వారోటివాడంటే ఆఫీసులో పనిచేసికొని, వర్లెయిల్లో కాపురం వుండేవాడని భావం.

ఆదివారం కాపమేమిటంటారా: ఆరురోజుల పని తర్వాత విశ్రాంతి దొరికేది ఒక్కరోజు; అది ఆదివారం. విద్యుత్ సరఫరా ఆదివారాల్లో విశ్రాంతి వంగతి దేవుడెరుగు, ఆరోజు పకక్రాయమవుతున్నది. ఎందరెట్లా వుండేది మీకు తెలుసుగదా: ఆపేడికిరోడు పాకాడా లేకుంటే ప్రతికేడెట్లాగ ప్రాణం బేజారెత్తిపోతున్నది: ఆదివారం వస్తున్నదంటే గుండెదడ ఐపుతున్నది:

ప్రతి పబ్‌సేవా క్రింద పరిస్థితి ఇదే విధంగా వుందని నేను చెప్పడం లేదు: మా గ్రహచారమేమో, నెల్లూరు పబ్‌సేవా క్రింద మాకే ఈ దుర్గతి పంప్రాప్తిస్తున్నది. నప్లయ్ వుంతదని ముందుగా చెప్పరు: ఎప్పుడు వస్తుందంటే మధ్యాహ్నంవరకు పన్నెండు కొస్తుందంటారు: ఆ తర్వాత ఐదు ఆరు గంటల వరకు ఆత గంటల వాయిదా: మూడు నాలుగు వారాలమంది ఇదే కథ:

పాన్లది ముఖ్యం కాదు: వ్యక్తిగతంగా నాలోటివాళ్ళ సౌకర్యం ముఖ్యం కాదు; ముందు చెప్పకుండా తమ ఇష్టంవచ్చి నంతసేపు కరెంట్ బంద్ చేస్తే రైతు లెంత పడ్డపోతారో స్థానిక విద్యుత్ ప్రభువులు ఒకింత ఆలోచించాలని మనవి:

"ఐర్త్స్"

రిజిస్ట్రార్ ఆఫీసు

కోర్టుం ఆవరణలోని రిజిస్ట్రార్ ఆఫీసు ఎదురుగా ఒకనిమిషం నేపు నిలబడితే నా చూపు ఆ ఆఫీసు ముందు వ్రేలాడుతున్న రెండు బోర్డులలో ఒక దానిమీద పడింది. Office of the Registrar of Births and Deaths – దాని క్రింద తెలుగులో "ఐర్త్స్ రిజిస్ట్రార్ ఆఫీసు" అని వుంది. ఇంగ్లీషులో ఐర్త్స్‌తో పాటు డెత్స్ అని కూడా వుంటే అనువాదకులు డెత్స్‌ను మింగేశాడు. అది బోపిండి: "ఐర్త్స్ ఎమిటి: ఎక్కడి తెలుగు: జనన మరణాల రిజిస్ట్రార్ కార్యాలయంఅని వ్రాయడానికి పరళమైన తెలుగు పదాలు వారెవరూ లేరా:

పివారేగారూ: అధికార భాషగా మీరు తెలుగు అమలుజరుప గలిగితే (అది మీ అత్యుత్సాహంలోనే కాదు, మన జీవిత కాలములో కూడా అమలవుతుందని అనుకోండి:) అలాంటి కార్యాలయాలకు ఇంగ్లీషు పదాలు వాడకుండా తెలుగువారికి అర్థమవుతుందా అని ఆలోచించండి: ఇంగ్లీషు పదాలు వాడకుండా తెలుగు పదాలు వాడడం వల్ల ఆ కార్యాలయాలకు ఏమీ అవమానం రాదు: ఇంగ్లీషు పదాలు వాడకపోతే

కావలి శాసనసభ ఓట్ల వివరం

[1985 మార్చి 24 తేది జరిగిన కావలి శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్, తెలుగుదేశం అభ్యర్థులకు వచ్చిన ఓట్ల వివరం బూత్‌లవారీగా దిగువ ఇస్తున్నాము -సం]

బూత్ పేరు	కాంగ్రెస్	తె.దే.
1 వెలిగండ్ల	90	227
2 „	103	236
3 మర్రిగుంట	245	154
4 కొండాపురం	254	193
5 „	272	195
6 తూర్పుపాలెం	289	290
7 రేవమాల	535	136
8 పార్లపల్లి	171	236
9 పాముపేట	259	231
10 „	281	247
11 „	263	354
12 వెల్లటూరివారిపాలెం	302	297
13 రేవరప్పాడు	232	295
14 కొమ్మి	303	256
15 „	323	266
16 రామానుజపురం	199	311
17 వత్యవోలు	316	259
18 తూర్పుదూబగుంట	232	187
19 గానుగపెంట	195	152
20 ఆదిమూర్తిపురం	137	178
21 తూర్పుబంగాలపల్లె	340	128
22 చింతలదేవి	106	401
23 కొత్తఉప్పలూరు	60	291
24 తెల్లపాడు	197	143
25 „	216	180
26 చిన్నఅన్నలూరు	294	350
27 ఏపినాపి	60	275
28 కుడుములదిన్నెపాడు	336	316
29 కృష్ణారెడ్డిపాలెం	155	201
30 „	176	181
31 గంగిరెడ్డిపాలెం	106	156
32 „	214	190
33 పీరన్నకొల్లు	269	220
34 నాగసముద్రం	256	128
35 „	241	75
36 కలిగిరి	377	332
37 „	398	376
38 „	299	120
39 క్రాకటూరు	714	170
40 తిరాన్నివారిపాలెం	183	139
41 పెదకొండూరు	451	313
42 పోలంపాడు	272	242
43 శిద్దనకొండూరు	122	184
44 „	112	283
45 లక్ష్మీపురం	331	406
46 వర్రికోట	352	46
47 అనంతపురం	547	78
48 గుడ్లదొన	316	249
49 తూర్పుపూరు	380	191
50 దుండిగం	233	229
51 మనుబోలుపాడు	260	194
52 శంగసముద్రం	459	160
53 రొడిగుడిపాడు	431	287
54 కాట్రాయపాడు	371	145
55 లింగాలపాడు	197	213
56 చిన్నక్రాక	493	333
57 పేమపాడు	186	78
58 కుమ్మరకొండూరు	313	280
59 అన్నవరం	307	111
60 „	337	101
61 „	466	98
62 తిమ్మసముద్రం	344	333
63 చింతలపాలెం	273	265
64 గట్టుపల్లె	316	234
65 „	321	230
66 రామనరప్పాడు	242	190
67 చోడవరం	234	289
68 జలదంకి	323	334
69 „	341	330
70 „	365	277
71 „	343	213
72 లింగరాజు అగ్రహారం	400	152
73 జలదంకి	293	233
74 బ్రాహ్మణక్రాక	343	250
75 „	355	252
76 „	235	166
77 కమ్మవారిపాలెం	315	399
78 హనుమకొండపాలెం	443	70
79 బ్రాహ్మణక్రాక అగ్ర.	282	179
80 „	372	197
81 బిరమగుంట	345	227
82 „	375	203
83 చాదరిపాలెం	93	434
84 జమ్మలపాలెం	565	270
85 కొత్తపల్లి	260	150
86 „	249	130
87 రాజావారిచింతలపాలెం	361	249
88 చలంచర్ల	304	164
89 „	234	150
90 లక్ష్మీపురం	329	100
91 సిరిపురం	233	373
92 మద్దూరుపాడు	183	311
93 „	173	209
94 రుద్రకోట	276	264
95 „	378	261
96 „	223	155
97 చెన్నాయపాలెం	305	573
98 „	787	76
99 అనెమడుగు	343	134
100 సర్వాయపాలెం	493	252
101 „	276	293
102 „	274	252
103 కావలి	371	353
104 „	252	265
105 „	127	161
106 „	319	345
107 „	230	193
108 „	219	131
109 „	392	364
110 „	195	190
111 „	152	217
112 „	400	417
113 „	341	321
114 „	259	371
115 „	287	227
116 „	439	232
117 „	160	235
118 „	152	264
119 „	303	252
120 „	297	280
121 „	262	212
122 „	207	224
123 „	186	293
124 „	323	319
125 „	356	239
126 „	251	226
127 „	249	196
128 „	401	225
129 „	260	173
130 „	333	243
131 „	261	153
132 „	234	151
133 „	389	254
134 „	400	281
135 „	372	182
136 „	353	190
137 „	363	324
138 „	360	245
139 అముదాలదిన్నె	269	347
140 మన్నంగిదిన్నె	265	337
141 ముసునూరు	433	273
142 „	419	272
143 „	374	293
144 చెంచుగానిపాలెం	44	392
145 తాళ్ళపాలెం	214	239
146 „	323	305
147 „	497	123
148 కొత్తసత్రం	295	341
149 తుమ్మలపెంట	379	190
150 „	373	172
151 „	237	332
152 మామిళ్లదొరువు	390	201
153 అన్నగారిపాలెం	445	362
154 „	367	327

ఊరూ-పేరూ

(4వ పేజీ తరువాయి)

మాపులంటారు:

కోట గ్రామానికి చుట్టుపట్ల కొన్ని సంవత్సరముల క్రిందటి వరకు కందక చిహ్నములు కనుపడేవట, కోటమ్మ దేవత వుండుటచేతను: ఒకప్పుడు యిచట కోట వుండుటచేతను యీ గ్రామానికి 'కోట' అని పేరొచ్చినట్లుచెబుతారు.

ఇచ్చట 1963 ప్రాంతములో పల్లవు రెడ్డి చంద్రశేఖరరెడ్డిగారి ప్రయత్నంలో కొన్ని జైన విగ్రహాలు దొరికాయి. జైన మతం శాతవాహనుల కాలం (క్రీ. పూ. 225 క్రీ శ 225) నుండి. తూర్పు చాళుక్యుల కాలం (క్రీ. శ 7 శతాబ్ది నుండి 11వ శతాబ్దం వరకు) ఆంధ్ర దేశంలో రాజాదరణను నోచుకుంది. పల్లవులలో ప్రముఖుడైన, మొదటి మహేంద్రవర్మ (క్రీ. శ. 600 - 625) జైనమతాన్ని ఆదరించాడు. నెల్లూరు జిల్లా మహేంద్రవర్మ కాలానికి పల్లవుల అధికార ప్రాభవానికి లోబడి వుందని చెప్పవచ్చు. ఇచ్చటనేకాక, వాకాడు, నెల్లూరు, కృష్ణాపట్నంలలో కూడా జైన విగ్రహాలు లభించాయి; కమవరపాడు ఒకప్పుడు జైనమత కేంద్రంగా వుండింది.

కోట పోలూరు

శిథిలమైన కోట చిహ్నములు యిచ్చట కనుపిస్తాయి. కోట ప్రక్కన గ్రామాన్ని ఏర్పాటు చేసుకొన్నందున కోట ప్రోలూరు (కోట పోలూరు) అయినది. ప్రోలు అంటే పట్టణం, కోట ప్రోలూరు అంటే కోట పట్టణం అన్న మాట

పై రెండు గ్రామాలు మంచి సారవంతమైన భూములు గల ప్రదేశాలు భాగ్యవంతులుండే గ్రామాలు

ఇంకా ఆత్మకూరు తాలూకాలో, కోటపాడు, వెంకటగిరి తాలూకాలో పాలెంకోట అనే గ్రామాలున్నాయి. వాటిని గూర్చి మళ్ళీ చర్చించుకుంటాము.

చిత్రసమీక్ష

(3వ పేజీ తరువాయి)

ముళ్ళపూడి వెంకటరమణ మాటలు ఏవో కొద్దితప్ప మొత్తంమీద చప్పగానే వున్నాయి, వేటూరి పాటలు గూడా అంతంతమాత్రంగా వున్నాయి. బాలసుబ్రహ్మణ్యం సంగీతం డిటోడిటో.

త్యాగయ్య

(9 పేజీ తరువాయి)

బాగా ఆకర్షించింది, జట్టీపట్టిన కీర్తనలే అయినా రాగయుక్తంగా ఆలపించారు. రామకృష్ణారావుగారు.

కమలాంబ పాత్రధారిణి, రేడియో కళాకారిణి శ్రీమతి సరస్వతీ లక్ష్మణన్ కర్ణాటక సంగీతంలో పండితురాలు కావడంతో, నాటకంలో శాస్త్రీయపరంగా సంగీతం లేదన్న కొరత లేకుండా పోయింది.

ఐతే కొన్ని సన్నివేశాలను అనవసరంగా సాగదీసి, ప్రేక్షకులను విసుగెత్తించారు. హాస్యం కోసం ప్రవేశపెట్టిన సుందరమ్మ పాత్ర కృతకంగా వుంది. త్యాగయ్యకు కీర్తి తెచ్చిన 'తెరతీయగరాదా' తదితర కీర్తనలు కొన్నింటిని విస్మరించడం, కొట్టొచ్చినట్లు కనిపించే లోపం.

బాలాజీనగర్ శ్రీ త్యాగరాజ నాట్యమండలి ప్రదర్శించిన ఈ నాటకానికి రచయితలు శ్రీ టి. ఏ. పద్మనాభరావు, శ్రీ వి. వి. సుబ్రహ్మణ్యం, దర్శకులు శ్రీ డి.వి. సత్యమూర్తి శ్రీయుతులు కె. వి. మధుసూదనరావు, ఏ. బాలచంద్ర, కొండ వెంకటరమణయ్య, ఎం. అనధాని, శ్రీమతులు ఎం. చంద్రసేన, సరస్వతి లక్ష్మణన్ తదితరులు నటించారు.

ఉత్తరక్రియలు

నా తండ్రి

కొండా కంచారెడ్డిగారు

(ఈటుకూరు)

2౦-4-85 తేది గురువారం స్వర్గస్థులైరి.
ఆయన ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తున్నాము.

ఉత్తరక్రియలు

8-5-85 తేది బుధవారం శిలాప్రతిష్ఠ.
9 5-85 తేది పెద్దకర్మ

ఈటుకూరు గ్రామంలో మా స్వగృహమున జరుగును.
కాన తెలియజేయడమైనది.

కొండా సుబ్బారెడ్డి

కర్ణ ఏజెన్సీస్
H.O. [illegible]
నెల్లూరు ఫోన్: 4343
స్టాకిస్టు:
కోరమాండల్ సిమెంట్
నిర్మాణానికి పటుత్వానికి సాటిలేనిది

మార్కులిస్టులు, డాక్యుమెంట్లు బ్లూప్రింట్‌లు, వగైరాలను మీరు ఇచ్చినవెంటనే మా ఆటో జెరాక్స్‌నందు నిమిషానికి 30 కాపీలు తీసి ఇవ్వబడును
ఆటో జెరాక్స్
రాధాథియేటరు ఎదురు- నెల్లూరు
గ్రామ్స్: జెరాక్స్ ఫోన్: 3649

అద్దెకు లేక అమ్మకమునకు

నెల్లూరు టౌన్ బృందావనం లేక పొగతోట ఏరియాలో 33 లేక 50 అంకణములలో కట్టబడి వున్నటువంటి బిల్డింగ్ కావలెను, ఇవ్వకోరువారు యీ క్రింది అడ్రసువారితో సంప్రదించండి, మరియు బిల్డింగులు భూములు ఇండ్ల ప్లాట్లు కొనదలచినవారు అమ్మదలచినవారు స్వయముగాగాని ఫోనుద్వారాగాని సంప్రదించవచ్చును

వి. ఆర్. టేక్‌లింక్స్
అత్తికోట అగ్రహారం,
ఫోన్: 6136 PP
ట్రంకురోడ్డు-నెల్లూరు.

నెల్లూరు ప్రిడిము కోర్టులో
E. P. No. 61/80
O. S. No, 569/72

డివిజనల్ పంచాయత్ ఆఫీసరు —వాది/DHR

పాములు వేణుగోపాలరెడ్డి —ప్రతివాది/JDR

యింకు మూలముగా తెలియపరచడమేమనగా యీ క్రింది షెడ్యూలు దాఖలా చరాస్తి పై కోర్టువారి యెదుట 12-6-85వ తేదీన ఉదయం 11 గంటలు మొదలు సాయంత్రం 5 గంటలు లోపల యాలం వేయబడును. పాటదారులు పాట పెట్టుకొనేది.

షెడ్యూలు

నెల్లూరు రి. డి, నెల్లూరు తా, యిడిమేపల్లి గ్రామంలోని ప్రతివాది / JDr. తాలూకు పట్టా నెం. 429 కు, సర్వేనెం. 218 గల పూర్తి య.4-76 సెంట్ల లోని య. 2-00 ల భూమిమాత్రం.

హద్దులు

తూర్పు: పాముల వేణుగోపాలరెడ్డి భూమి, పడమర: [illegible] దక్షిణ: పాముల చంద్రశేఖరరెడ్డి భూమి.

DHR విలువ :- రు. 10,000/-లు
అమిన విలువ :- రు. 15,000/-లు
F. H. కే 19-6-85 ది

— సి. సుందరరామిరెడ్డి
వాది తరపు అడ్వకేటు

జమీన్‌రైతు చందా
సంవత్సరం చందా రు. 40-00
అర్ధ సంవత్సరం రు. 20-00

నెల్లూరు కల్యాణి A.C. లో రోజూ 3 ఆటలు

నాల్గవ వారం

హౌస్‌ఫుల్ కలెక్షన్స్‌తో దిగ్విజయంగా ప్రదర్శింపబడుతున్న చిత్రం



- నెల్లూరు కళ్యాణి ఫిలింస్

Edited, Printed & Published by N. Seea Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (A. P.)